# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 185 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 24 ఆగస్టు 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 185 24-08-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## 25న అల్పపీడనం

### ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ

అమరావతి ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



వాయువ్య బంగాళాఖాతం, ఒడిశ్శాపశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఈ నెల 25 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు,

- తరువాయి 2లో..



## అంతరిక్ష సాంకేతికత దేశ పాలనలో ఒక భాగం ప్రధాని మోడీ

న్యూఢిల్లీ ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారత పాలనలో అంతరిక్ష సాంకేతికత యొక్క ఏకీకరణ పెరుగుతోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. సాంకేతికత వల్ల పంటల బీమా, విపత్తు నిర్వహణ, మౌలిక సదుపాయాల ప్రణాళిక రంగాలపై సాంకేతికత ప్రభావం తీవ్రంగా ఉంటుందని మోడీ చెప్పారు. శనివారం (ఆగస్టు 23) జాతీయ అంతరిక్ష దినత్సవం. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ.. 'నేడు అంతరిక్ష సాంకేతికత భారతదేశ పాలనలో కూడా ఒక భాగంగా మారుతోంది. పంటల బీమా పథకంలో ఉపగ్రహ ఆధారిత అంచనా అయినా లేదా ఉపగ్రహాల ద్వారా మత్స్యకారులకు అందించే సమాచారం అయినా, భద్రత అయినా, విపత్తు నిర్వహణ అయినా, ప్రధానమంత్రి గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటాను ఉపయోగించడం అయినా..

- తరువాయి 2లో..

## ప్రపంచం మెచ్చే నగరంగా..

# అమరావతి



- స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలి
- అక్టోబర్ 2 నాటికి అన్ని పురపాలక సంఘాల్లో చెత్త పూర్తిగా తొలగింపు
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పెద్దాపురం ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



అమరావతిని ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని, అమరావతితోపాటు విశాఖ, తిరుపతిలను మహానగరాలుగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. అక్టోబర్ రెండు నాటికి రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాల్లో చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. స్వర్ణాంధ్ర కావాలంటే ముందు ప్రజల ఆలోచనా విధానం మారాలని, రోడ్లపైన, ఇంటి ముందు చెత్త వేయడం వల్ల వ్యాధులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో శనివారం ఆయన పర్యటించారు. ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గన్నారు. తొలుత హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి స్థానిక ప్రజాప్రతినిధులు,

- తరువాయి 2లో..









## సెప్టెంబర్ 4న మంత్రివర్గ సమావేశం

అమరావతి ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సెప్టెంబర్ 4న వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశం కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు కీలక నిర్ణయాలను చర్చించేందుకు ఉద్దేశించినట్లు తెలుస్తోంది. నూతన పరిపాలనా విధానాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశంలో వివిధ శాఖల మంత్రులు తమ తమ శాఖల పనితీరు, భవిష్యత్ ప్రణాళికలపై సీఎంకు నివేదికలు సమర్పించే అవకాశం ఉంది.

**అసెంబ్లీ సమావేశాలపై చర్చ**

సెప్టెంబర్ 4న జరగబోయే క్యాబినెట్ భేటీలో ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ప్రధానంగా చర్చ జరిగే

- తరువాయి 2లో..




## ఈ ప్రపంచంలో... ఏదీ వృథా కాదు..

- ఆలోచనా విధానం మారితేనే స్వర్ణాంధ్ర సాధ్యమన్న సీఎం
- పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటన
- సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని స్పష్టం

పెద్దాపురం ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశు భ్రమైన ఆలోచనలతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలమని ఆయన స్పష్టం చేశారు. శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సభలో పాల్గొన్న ఆయన, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదని, చెత్త నుంచి కూడా సంపదను సృష్టించవచ్చని అన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం గుర్తుచేశారు. అపరిశుభ్రత కారణంగానే అంటువ్యాధులు ప్రబలుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందే తప్ప, దానిని తొలగించే బాధ్యతను పూర్తిగా విస్మరించిందని ఆయన

- తరువాయి 2లో..

## లోకేష్ మాటతో నిరుద్యోగులకు ఏటా పండుగే!

అమరావతి ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి (విద్య) శాఖ మంత్రి అటు రాజకీయాలతో పాటు ఇటు పాలనలోనూ సత్తా చాటుతున్నారు. ఇప్పటికే తనదైన శైలి ప్రతిభతో కేంద్రం నుంచి ఏపీకి లెక్కలేనన్ని నిధులు విడుదలయ్యేలా చేయడంతో పాటుగా తన పరిధిలోని శాఖలకు అదనపు నిధులు కూడా రాబట్టారు. ఏపీ విద్యా శాఖను దేశానికి రోల్ మోడల్ చేసే దిశగా సాగుతున్న లోకేష్.. శుక్రవారం ఓ కీలక ప్రకటన చేశారు. ఇకపై ఏటా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డీఎస్సీ నిర్వహిస్తామని ఆయన సంచలన ప్రకటన చేశారు. ఇప్పటికే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిలోనే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ ప్రకటించిన లోకేశ్%ా% ఆ ప్రక్రియను త్వరలోనే ముగించనున్నారు. అంటే అతి త్వరలో ఏపీ విద్యా శాఖకు అదనంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టులు అందుబాటులోకి రానున్నాయి. ఇక ఏటా రిటైరయ్యే ఉపాధ్యాయుల కారణంగా ఏర్పడే ఖాళీలు, కొత్తగా ఉత్పన్నమయ్యే పోస్టులతో కలిపి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా డీఎస్సీ నిర్వహిస్తామని లోకేష్ ప్రకటించారు. ఏటా డీఎస్సీ విడుదలకు గల కారణాలను కూడా లోకేష్ విస్పష్టంగా చెప్పారు. ఏపీ విద్యా వ్యవస్థను దేశానికే తలమానికంగా నిలబెట్టేలా చేసే చర్యల్లో భాగంగా ఇప్పటికే

- తరువాయి 2లో..

## పార్టీ బలోపేతంపై.. చంద్రబాబు ఫోకస్...

### 25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులు నియామకం



- టీడీపీ పార్లమెంటరీ కమిటీల ఏర్పాటుకు కసరత్తు ప్రారంభం
- 25 నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించిన అధిష్టానం
- పలువురు సీనియర్ నేతలకు కీలక బాధ్యతల అప్పగింత
- మూడు రోజుల పాటు జరగనున్న సర్వసభ్య సమావేశాలు

2 లో

## సుధాకర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలి..

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత
- సురవరం మృతిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ విచారం
- సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



అమరావతి ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సీపీఐ సీనియర్ నేత, మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి గత రాత్రి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మృతి పట్ల జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ

- తరువాయి 2లో..

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం

### వైఎస్ జగన్



అమరావతి ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోందని, ప్రభుత్వ విధానాల వల్ల అప్పులు విపరీతంగా పెరుగుతున్నాయని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. కీలక రంగాల్లో మూలధన వ్యయం తగ్గడం వల్ల ప్రభుత్వ ఆదాయం కూడా దారుణంగా పడిపోతోందని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని, అది ఆర్థిక మాంద్యాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2044-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయం అంతకుముందు ఏడాదితోపోలిస్తే 3.08 శాతం మాత్రమే నమోదైందని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థికంగా 12.02 శాతం అభివృద్ధి సాధిస్తుంటే సొంత ఆదాయం 3.08 శాతం మాత్రమే పెరుగుదల ఎలా నమోదైందని ప్రశ్నించారు. ఈ ఏడాది తొలి నాలుగు

- తరువాయి 2లో..

## ఏపీ మంత్రులకు చంద్రబాబు ర్యాంకులు..

### ఫైల్ క్లియరెన్స్ ఆధారంగా ర్యాంకుల కేటాయింపు

### మొదటి స్థానంలో మంత్రి రామానాయుడు

### చివరి స్థానాల్లో కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్

అమరావతి ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనదైన మార్క్ చూపిస్తున్నారు. ఎప్పుడూ డేటా ఆధారిత పాలనకే ప్రాధాన్యత ఇచ్చే ఆయన, ఇప్పుడు తన కేబినెట్‌లోని మంత్రుల పనితీరును అంచనా వేయడానికి సరికొత్త ర్యాంకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా, ఫైళ్ల పరిష్కార వేగం

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## బాలలపై సోషల్ మీడియా నియంత్రణ

నేటి ఆధునిక యుగంలో సామాజిక మాధ్యమాల వినియోగం విపరీతంగా పెరుగుతుంది. వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ఆన్‌లైన్ వేదికలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ సంబంధిత విషయాల తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతున్నాయి. మారుమూల ప్రాంతాల అణచివేయబడిన వర్గాల గొంతును వినిపిస్తున్నాయి. సామాజిక చైతన్యానికి ఊపిరిలూదుతున్నాయి. కానీ రోజురోజుకు జనాలు వాటికి బానిసవ్వడం ఆందోళన కలిగిస్తున్నది. ఒకప్పుడు పెద్దలకే పరిమితమైన ఈ ఆన్‌లైన్ వేదికలు ఇప్పుడు పిల్లల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆటపాటలతో సాగే బాల్యం మొబైల్ స్క్రీన్‌లో ఇరుక్కుపోయింది. వీటినుంచి పిల్లల్ని కట్టడి చేయడం తల్లిదండ్రులకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ దేశంలో 16 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించడంపై నిషేధం విధించింది. ఇప్పుడు ఫ్రాన్స్ కూడా అదే బాటలో నడిచే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఓ పాఠశాలలో విద్యార్థి దాడి ఘటన తర్వాత 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచనలో (%జూశ్రీఖఅ ఝఅ%) ప్రభుత్వం ఉందని ఫ్రాన్స్ ప్రధాని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇయు నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామన్న ప్రకటించాడు. ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్న రెండో దేశంగా ఫ్రాన్స్ నిలిచే అవకాశం ఉంది. సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లల మనస్తత్వంపై తీవ్రప్రభావం చూపుతుంది. దుష్ప్రవర్తనకు కారణం అవుతున్నాయి. వీటిని నియంత్రించకపోతే భవిష్యత్తు భావి పౌర సమాజం అంధకారమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి పలు దేశాలు సామాజిక మాధ్యమాలనుంచి పిల్లలను దూరంగా చేయాలని ఆలోచిస్తున్నాయి. మరోవైపు తల్లిదండ్రులనుంచి కూడా ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుంది. పిల్లలు ఎదుగుతున్న దశలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్‌లకు బానిసవడం వలన వారిలో విపరీత ప్రవర్తన, దూకుడు స్వభావం పెరుగుతుంది. విలువలు పతనమవుతున్నాయి.సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లలను కొన్నిసార్లు తప్పుదారి పట్టిస్తున్నాయి.సామాజిక మాధ్యమాలు తరచూ వీక్షించడం వలన పిలల్లో ఓపిక, సహనం, ఆలోచనశక్తి నశిస్తుంది. విద్య విషయాలలో వెనకబడుతున్నారు. పిల్లలు పెద్దలపట్ల గౌరవం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల భారతదేశంలో బాలల జనాభా కూడా అధికం. పిల్లలు సామాజిక మాధ్యమాల బారినపడకుండా చూడడం చాలా అవసరం. ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలి. 2023లో కర్ణాటక హైకోర్టు పాఠశాల పిల్లలు సామాజిక మాధ్యమాలకు అధికంగా వ్యసనం కావడం, దాని ప్రతికూల ప్రభావాల గురించి ఆందోళనల వ్యక్తం చేసింది. ఈ మేరకు కోర్టు వీటిని వినియోగించడానికి 21 సంవత్సరాల వయోపరిమితిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సామాజిక మాధ్యమాల్లో రోజురోజుకు అభ్యంతరకర వ్యాఖ్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి కట్టడికి మార్గదర్శకాలు రూపొందించండనీ అటార్నీ జనరల్‌కు సుప్రీం కోర్టు ఆదేశించింది. పిల్లల్లో నేరప్రవృత్తి, వింతప్రవర్తన పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలను డిజిటల్ డిటాచ్ చేయడం అనేది ముఖ్యమైన అంశం. వారు సెల్ ఫోన్లు వినియోగిస్తున్నప్పుడు ఏం చూస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలి. వారిలో విపరీత పోకడలను సరిదిద్దాలి. ఇంట్లో కుటుంబ సభ్యులు వారానికి ఒకసారి ఫోన్ హాలిడే పెట్టుకోవాలి. ఇటీవల చత్తీస్‌గఢ్‌లోని రాజ్నంద్ గావ్ జిల్లా గహీరాబేడీ గ్రామ పంచాయతీలో ఓ వినూత్న తీర్మానంచేశారు. గ్రామంలోని పిల్లలు ఫోన్ గేములు ఆడితే తల్లిదండ్రులకు రూ. 3,000 జరిమానా విధిస్తామని ఆంక్షపెట్టారు. ఈ సమాచారం ఇచ్చినవారికి బహుమతిగా రూ. 1,000 అందజేస్తామని కూడా ప్రకటించారు. దీంతో ఆ గ్రామంలో చాలావరకు మార్పు కనిపించింది. ఇలాంటి కట్టడి ప్రతి గ్రామంలో రావాలి. చరవాణి వ్యసనం నుంచి పిల్లలు దూరం చేయాలంటే వారిని ప్రకృతితో మమేకం చేయాలి. కుటుంబ బంధుత్వాలు, విలువల గురించి బోధించాలి. పిల్లలతో కలిసి ఆడుకోనివ్వాలి. భారత్‌లో భావప్రకటన స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాపై నియంత్రణ లేదు. కానీ స్వేచ్ఛ పేరుతో మితిమీరడం తగదు. పిల్లలు, యువత బాధ్యతయుత వినియోగంతో ముందుకెళ్లాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుతెరిగి నడుచుకోవాలి.

## 25న అల్పపీడనం

ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ధవళేశ్వరం వద్ద ఇన్, అవుట్‌ఫ్లో 12.34 లక్షల క్యూసెక్కులుగా ఉందని, మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. గోదావరి, కృష్ణా, నదుల వరద ప్రవాహం తగ్గుముఖం పట్టిందని, భద్రాచలం వద్ద ప్రస్తుతం 39.5 అడుగులు నీటిమట్టం ఉండగా, కూనవరం వద్ద నీటిమట్టం 18.99 మీటర్లు, పోలవరం వద్ద 12.65 మీటర్లు నీటి ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం డ్యామ్ వద్ద ఇన్‌ఫ్లో 4.73 లక్షల క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 5.14 లక్షల క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ వద్ద ఇన్‌ఫ్లో 4.45, అవుట్‌ఫ్లో 4.05 లక్షల క్యూసెక్కులు, పులిచింతల వద్ద ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 3.91 లక్షల క్యూసెక్కులు, ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్, అవుట్‌ఫ్లో 3.92 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. వరద పూర్తి స్థాయిలో తగ్గే వరకు జాగ్రత్తగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ సూచించారు.

## అంతరిక్ష సాంకేతికత దేశ పాలనలో ఒక భాగం : ప్రధాని మోడీ

నేడు అంతరిక్షంలో భారతదేశం సాధించిన పురోగతి సాధారణ పౌరుల జీవితాలను సులభతరం చేస్తోంది' అని అన్నారు.ఈరోజు, అంతరిక్ష దినోత్సవం సందర్భంగా రాబోయే సంవత్సరాలలో అంతరిక్ష రంగంలో ఐదు యూనికార్న్‌లను సృష్టించగలమా అని నేను దేశంలోని స్పేస్ స్టార్టప్‌లను అడగాలనుకుంటున్నాను. ఇప్పుడు భారతదేశం నుండి ప్రతి సంవత్సరం ఐదు పెద్ద ప్రయోగాలను చూస్తున్నాము. రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రతి సంవత్సరంలో 50 రాకెట్‌లను ప్రయోగించగల దశకు మనం చేరుకోవాలి. అంటే ప్రతి వారానికి ఒక రాకెట్ ప్రయోగం జరగాలి ఆకాంక్షిస్తున్నాను. దీనికి ప్రైవేటు రంగం ముందుకురావాలని కోరుకుంటున్నట్లు మోడీ అన్నారు. ఇక, ఈ కార్యక్రమంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధిపతి వి. నారాయణన్ మాట్లాడుతూ.. 'చంద్రయాన్ 3 మిషన్ విజయానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ దార్శనికత, నాయకత్వం కారణమని ఆయన ప్రశంసించారు.

## ప్రపంచం మెచ్చే నగరంగా 'అమరావతి'

అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పెద్దాపురం పట్టణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ర్యాలీలో చంద్రబాబు పాల్గన్నారు. ప్రజావేదిక వద్దకు చేరుకుని అక్కడ జరిగిన సభలో మాట్లాడారు. గత వైసిపి సర్కారు చెత్తపై పన్ను వేసినా చెత్తను తొలగించకుండా వదిలేసిందన్నారు. రాష్ట్రాన్ని నూటికి నూరు శాతం స్వచ్ఛాంధ్రగా మారుస్తామని ప్రకటించారు. చెత్త నుంచి సంపద సృష్టిస్తామని, జిల్లాలో సేకరించిన చెత్తతో విద్యుత్తును తయారు చేస్తామని అన్నారు. ఈ మేరకు రూ.330 కోట్లతో వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని, దీన్ని 18 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎన్‌టిఆర్ భరోసా, అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం, చేనేతకు ఉచిత విద్యుత్తు వంటి పథకాల అమలును వివరించారు. తాజాగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని విజయవంతంగా ప్రారంభించామన్నారు. దీపం పథకం పెట్టి వంట గ్యాస్‌ను ఇచ్చింది తానేనని తెలిపారు. పి-4 ద్వారా పేదరికాన్ని రూపుమాపేందుకు చర్యలు చేపట్టామన్నారు. విశాఖ ఉక్కుకు కేంద్రం నుంచి రు.12 వేల కోట్లు మంజూరు చేయించామని, విశాఖకు రైల్వే జోన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**అమరావతి మునిగిందంటూ వైసిపి విషప్రచారం**

రాష్ట్ర రాజధాని అమరావతి మునిగిపోతుందంటూ వైసిపి విషప్రచారం చేస్తోందంటూ చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. కారు కింద సొంత కార్యకర్త పడి చనిపోయినా జగన్ పట్టించుకోలేదని, వివేకా హత్య ఘటనలో నాపై తప్పుడు ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందారని, కోడి కత్తి డ్రామా ఆడి నేనే చేయించినట్లుగా ప్రచారం చేశారని విమర్శించారు. పోలవరం విషయంలో వైసిపి చేసిన తప్పులను తాము సరిదిద్దుతున్నామన్నారు. వికలాంగులు కాని వారికీ గత ప్రభుత్వం పింఛను ఇచ్చిందని ఆరోపించారు. దొంగ పింఛన్లు తీసేసి తిరిగి అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని వ్యవస్థలనూ ప్రక్షాళన చేస్తూ మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను, మ్యాజిక్ డ్రెయిన్లను చంద్రబాబు పరిశీలించారు. వాటి నిర్మాణం, ఉపయోగం గురించి అడిగి తెలుసుకున్నారు. రీ-సైక్లింగులో భాగంగా చేపడుతున్న ఉత్పత్తుల గురించి ఆరా తీశారు. సముద్రపు నాచుతో చేసే ఉత్పత్తుల స్టాల్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. సముద్రపు నాచుతో మహిళలకు ఉపాధి కల్పించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎంపీలు ఉదరు శ్రీనివాస్, సానా సతీష్‌బాబు, పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఇతర అధికారులు పాల్గన్నారు.

## సెప్టెంబర్ 4న మంత్రివర్గ సమావేశం

అవకాశం ఉంది. సెప్టెంబర్ రెండవ వారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు ఇప్పటికే సమాచారం ఉంది. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులు, ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహం, రాష్ట్ర సమస్యలపై ప్రతిపక్షాల నుంచి వచ్చే ప్రశ్నలను ఎలా ఎదుర్కోవాలనే దానిపై సీఎం చంద్రబాబు మంత్రులకు దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ సమావేశాలు కొత్త ప్రభుత్వానికి ఒక పరీక్షగా మారే అవకాశం ఉంది.

**ప్రభుత్వ ప్రాధాన్యతలు**

ఈ క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మంత్రులకు స్పష్టం చేయనుంది. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రైతులకు సంబంధించిన అంశాలు, ఉద్యోగుల సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఎన్నికల హామీల అమలుకు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై కూడా చర్చ జరగవచ్చని అంచనా. ఈ సమావేశం రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి ఒక దిశానిర్దేశం చేస్తుందని ప్రజలు, విశ్లేషకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఈ ప్రపంచంలో... ఏదీ వృథా కాదు..

విమర్శించారు. "ప్రజారోగ్యాన్ని గత పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు. రాబోయే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను చెత్త రహితంగా మారుస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించడంతో పాటు, ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్ చేసే విధానాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. సంపద సృష్టించి, ప్రజల ఆదాయాన్ని పెంచడం తమ ప్రభుత్వానికి తెలుసని చంద్రబాబు అన్నారు. "అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే అవి ఎక్కువ కాలం నిలవవు. సూపర్ సిక్స్ అసాధ్యమన్న వారి విమర్శలను తిప్పికొట్టి, దానిని సూపర్ హిట్‌గా మార్చాం" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు జమ చేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని వివరించారు. రాష్ట్రంలోని 40 వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, పీ-4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని చెప్పారు. "ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష" అని ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**స్వచ్ఛాంధ్ర స్టాల్స్ పరిశీలించిన చంద్రబాబు**

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. రీ-సైక్లింగులో భాగంగా చేపడుతున్న ఉత్పత్తుల గురించి చంద్రబాబు ఆరా తీశారు. రీ-సైక్లింగ్ ఉత్పత్తులు చేసే కంపెనీలను సర్క్యులర్ ఎకానమీలో భాగంగా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు రూపొందించిన ఓ ప్రాజెక్టును సీఎం పరిశీలించారు. డ్రై వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్, మెటల్ వేస్ట్‌గా చెత్తను వేరు చేసేలా ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థినులను సీఎం అభినందించారు. సముద్రపు నాచుతో చేసే ఉత్పత్తుల స్టాల్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి సముద్రపు నాచుతో ఏయే రకాలను ఉత్పత్తి చేస్తున్నారని ఆరా తీశారు. బయో డిజీల్, కాస్మొటిక్స్ వంటి ఉత్పత్తులను తయారు చేస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. సముద్రపు నాచుతో మహిళలకు ఉపాధి కల్పించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు శిక్షణ ఇస్తున్నామని వివరించిన సీఎం చంద్రబాబు శ్రీకాకుళం జిల్లాలో సముద్రపు నాచుతో ఉత్పత్తులు చేపట్టే విషయంలో శిక్షణ పొందిన మహిళలతో వర్చువలుగా మాట్లాడారు. తమకు ఉపయోగపడే చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని సీఎంకు మత్స్యకార మహిళలు ధన్యవాదములు తెలిపారు.

## లోకేష్ మాటతో నిరుద్యోగులకు ఏటా పండుగే!

విద్యా శాఖలో సంస్కరణలను మొదలుపెట్టామని లోకేష్ చెప్పారు. సంస్కరణలు ముందుకు సాగాలంటే మానవ వనరుల తోడ్పాటు, వాటికి మరింతగా పెంపొందించుకోకపోతే ఎలా సాధ్యపడుతుందని కూడా ఆయన ప్రశ్నించారు. సర్కారీ విద్యలో మౌలిక వసతులను మెరుగుపరుస్తూనే.. మరో వైపు మానవ వనరులను కూడా పెంచుతామని ఆయన చెప్పుకొచ్చారు. **వైసీపీ పాలనలో నాటి సీఎం వైఎస్ జగన్** మోహన్ రెడ్డి కూడా విద్యా శాఖను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా నాడు నేడు అంటూ మౌలిక వసతుల కల్పనపైనే దృష్టి సారించారు. అంతేకాకుండా ఆయా అభివృద్ధి పనులను పర్యవేక్షించే బాధ్యతను అరకొరగా ఉన్న ఉపాధ్యాయులకే అప్పగించారు. అసలే టీచర్ల కొరత ఉంటే%శా% బోధనతో పాటు ఈ పనులు చేసేదెలా అని నెత్తీనోరు బాదుకున్నారు. మరోవైపు ఐదేళ్లలో జగన్ ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదు. మానవ వనరుల అభివృద్ధి లేకుండా సంస్కరణల అమలు సాధ్యం కాదన్న విషయాన్ని జగన్ గ్రహించలేకపోతే%శా% లోకేష్ మాత్రం లోతైన అధ్యయనంతో పక్కా పకడ్బందీ చర్యలతో ముందుకు సాగుతున్నారు.

## ఏపీ మంత్రులకు చంద్రబాబు ర్యాంకులు..

(ఫైల్ క్లియరెన్స్) ఆధారంగా మంత్రులకు ర్యాంకులు కేటాయించారు. ర్యాంకుల జాబితాలో జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయన తర్వాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రెండో స్థానంలో, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో ఉన్నారు. వీరి తర్వాత నాలుగో స్థానంలో హోం మంత్రి అనిత, ఐదో స్థానంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చోటు దక్కించుకున్నారు. మరోవైపు, ఈ ర్యాంకింగ్‌లో మంత్రులు కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ చివరి స్థానాల్లో ఉన్నారు. ఈ ర్యాంకుల విధానం కేవలం ఫైల్ క్లియరెన్స్‌కే పరిమితం కాబోదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాబోయే కేబినెట్ సమావేశంలో మంత్రుల సమగ్ర పనితీరుపై కూడా ర్యాంకులు ప్రకటిస్తామని ఆయన చెప్పినట్లు సమాచారం. మంత్రులు తమ శాఖలపై ఎంత పట్టు సాధించారు, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఎలా మమేకమవుతున్నారు అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఈ ర్యాంకులు ఇవ్వనున్నారు.

## సుధాకర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలి..

సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, సుధాకర్ రెడ్డి సేవలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే పోరాట పంథాను ఎంచుకున్న ఆయన, చివరి వరకు ప్రజల కోసమే పనిచేశారని కొనియాడారు. ముఖ్యంగా రైతులు, కార్మికుల సమస్యలపై ఆయన బలంగా గళం వినిపించారని వివరించారు. లోక్ సభ సభ్యుడిగా దేశానికి, తన ప్రాంతానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. నల్గొండ ప్రాంతంలో ఫ్లోరోసిస్ మహమ్మారి, సాగునీటి కొరత, కరవు పరిస్థితులపై సుధాకర్ రెడ్డి చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పవన్ కల్యాణ్ అన్నారు. మూడు పర్యాయాలు సీపీఐ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అభిప్రాయపడ్డారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని, ఆయన కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం వైఎస్ జగన్

నెలల్లోనే అదే ఆర్థిక అస్తవ్యస్త పరిస్థితి ప్రస్ఫుటం అవుతోందని పేర్కొన్నారు. గత ఏడాద ఇదే సమయంలో పోలిస్తే వస్తుసేవల పన్ను, అమ్మకం పన్నుల ఆదాయంలో తగ్గుదల కనిపిస్తోందని వివరించారు. ఈ 14 నెలల్లో టిడిపి ప్రభుత్వం రూ.1,86,361 కోట్లు అప్పులు చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 56 శాతం కూటమి ప్రభుత్వం 14 నెలల్లో చేసిందని తెలిపారు. ఆదాయం వృద్ధి తక్కువగా ఉండటం, అప్పులు పెరగడం ఆందోళన కలిగిస్తోందని జగన్ పేర్కొన్నారు.

**దివ్యాంగుల పెన్షన్లపై సర్కార్ కర్కశత్వం : మేరుగ**

దివ్యాంగుల పెన్షన్లపై కూటమి సర్కార్ కర్కశత్వం ప్రదర్శిస్తోందని, ఫించన్లు తొలగించి వేధిస్తున్నారని మాజీ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. శనివారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ చర్యతో నష్టపోయిన దివ్యాంగులకు వైసిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు. బాధితుల పక్షాన వైసిపి పోరాడుతుందని, సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గ్రీవెన్స్‌లో పాల్గంటామని తెలిపారు. అర్హతలుండీ పింఛన్లు కోల్పోయిన బాధితులతో వచ్చి గ్రీవెన్స్ ఇస్తామని తెలిపారు. దుర్మార్గంగా పెన్షన్లు ఎలా తొలగిస్తారో చెప్పాలని నాగార్జున ప్రశ్నించారు.

## పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్...

### 25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులు నిమామకం

**టీడీపీ పార్లమెంటరీ కమిటీల ఏర్పాటుకు కసరత్తు ప్రారంభం**
**25 నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించిన అధిష్టానం**
**పలువురు సీనియర్ నేతలకు కీలక బాధ్యతల అప్పగింత**
**మూడు రోజుల పాటు జరగనున్న సర్వసభ్య సమావేశాలు**

ఏపీ అధికార పక్షం టీడీపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల ఏర్పాటును పర్యవేక్షించేందుకు పరిశీలకులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఈ నియామకాలను ఖరారు చేశారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ముగ్గురు సీనియర్ నేతలతో కూడిన బృందాన్ని పరిశీలకులుగా నియమించారు. అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, పత్తిపాటి పుల్లారావు వంటి ప్రముఖ నేతలకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, పార్టీ కమిటీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను స్వీకరించి, సమన్వయం చేస్తారు. ఈ సమావేశాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆగస్టు 24: అనకాపల్లి, నర్సాపురం, ఏలూరు, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గాల్లో సమావేశాలు జరుగుతాయి. ఆగస్టు 25: అరకు, కాకినాడ, అమలాపురం, బాపట్ల, రాజంపేట, చిత్తూరు, కడప, హిందూపురం నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహిస్తారు. ఆగస్టు 26: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, నెల్లూరు, తిరుపతి, నంద్యాల, కర్నూలు, అనంతపురం పార్లమెంటు స్థానాల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. ఈ నియామకాల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ



కార్యకర్తలకు, నాయకులకు మధ్య సమన్వయం పెంచి, పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా టీడీపీ అధిష్టానం ముందుకు సాగుతున్నట్లు స్పష్టమవుతోంది. పార్లమెంట్ వారీగా సర్వసభ్య కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1. అరకు (ST) – బందెలం అశోక్, బడేటి రాధాకృష్ణ, కొండపల్లి శ్రీనివాస్
2. శ్రీకాకుళం – వంగలపూడి అనిత, నజీర్ అహ్మద్, కర్రొతు బంగార్రాజు
3. విజయనగరం – మహ్మద్ అహ్మద్ షరీఫ్, పీజీవీఆర్ నాయుడు (గన్నా బాబు), వాసంసెట్టి సుభాష్
4. విశాఖపట్నం – నిమ్మల రామానాయుడు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కుడిపూడి సత్తిబాబు
5. అనకాపల్లి – ఏలూరి సాంబశివరావు, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, దేగల ప్రభాకర్
6. కాకినాడ – కింజరాపు అచ్చెన్నాయుడు, అరిమిల్లి రాధాకృష్ణ, ప్రణవ్ గోపాల్
7. అమలాపురం – కొల్లు రవీంద్ర, జి.వి. అంజనేయులు, గొట్టిముక్కల రఘురామరాజు
8. రాజమండ్రి – పత్తిపాటి పుల్లారావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కొలుసు పార్థసారధి
9. నర్సాపురం – పొంగూరు నారాయణ, నూకసాని బాలాజీ, అనిమిని రవినాయుడు
10. ఏలూరు – గొట్టిపాటి రవి, బుద్దా నాగ జగదీష్, ఎం.ఎస్. రాజు
11. మచిలీపట్నం – కాల్వ శ్రీనివాసులు, దామచర్ల సత్యనారాయణ, పీలా గోవింద సత్యనారాయణ
12. విజయవాడ – పయ్యావుల కేశవ్, బి.టి. నాయుడు, పొలం రెడ్డి దినేష్ రెడ్డి
13. గుంటూరు – ఎన్‌ఎమ్‌డీ ఫరూక్, మద్దిపాటి వెంకట్రాజు, కిమిడి నాగార్జున
14. నరసరావుపేట – జ్యోతుల నెహ్రూ, కొనకళ్ళ నారాయణ, మందలపు రవి
15. బాపట్ల – పంచుమర్తి అనురాధ, వీరంకి వెంకటగురుమూర్తి, మన్నే సుబ్బారెడ్డి
16. ఒంగోలు – గుమ్మిడి సంధ్యారాణి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాస్
17. నెల్లూరు – ఆనగాని సత్య ప్రసాద్, పులివర్తి వెంకట మణిప్రసాద్, డూండి రాకేష్
18. తిరుపతి – మంతెన రామరాజు, ఎస్. సవిత, బుచ్చి రామ్ ప్రసాద్
19. రాజంపేట – ఆనంరామనారాయణరెడ్డి, గన్ని వీరాంజనేయులు, వై. నాగేశ్వరరావు యాదవ్
20. చిత్తూరు – బి.సి. జనార్ధనరెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిల్లి మణిక్యాలరావు
21. నంద్యాల – సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవెలమూడి నాని, పూల నాగరాజు
22. కర్నూలు – నక్కా ఆనందబాబు, బి.కె. పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
23. కడప – బీదా రవిచంద్ర, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మంచౌదరి
24. అనంతపురం – ఎన్. అమర్నాథ్ రెడ్డి, డా. డోలా బాల వీరాంజనేయస్వామి, మద్దిపట్ల సూర్యప్రకాశ్
25. హిందూపురం – దేవినేని ఉమామహేశ్వరరావు, టి.జి. భారత్, మారెడ్డి శ్రీనివాసరెడ్డి

## ప్రతి ఒక్కరూ ప్రశ్నించే పౌరులు కావాలి

### -ఆర్ టి ఐ ద్విదాబ్ది వేడుకల్లో ఇంజనీర్ తిలక్ కుమార్



**రాజమహేంద్రవరం, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సమాచారహక్కు చట్టాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దాని ద్వారా మంచి సమాజం ఏర్పాటు అయ్యేలా చూడాలని ఏ పి ఈ పి డి సి ఎల్ ఏక్సిక్యూటివ్ ఇంజనీర్ కె. తిలక్ కుమార్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల మరియు గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ సంయుక్త అధ్యర్యంలో ఆర్ టి ఐ 20 వసంతాల వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పి ఈ పి డి సి ఎల్ ఏక్సిక్యూటివ్ ఇంజనీర్ కె. తిలక్ కుమార్, గుత్తుల మురళీధర రావు, గార్డ్స్ జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు , అడ్వొకేట్ ఉమామహేశ్వరి, గార్డ్స్ జాతీయ కన్వీనర్ శ్రీమతి ఆకుల విజయభారతి, ఎస్ కె వి టి డిగ్రీ కాలేజీ ప్రిన్సుపాల్ బి. వి. తిరుపణ్యం, గాడ్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి వి బి సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిలక్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 19 ప్రకారం భావప్రకటన స్వేచ్ఛ ప్రాకారంలో సమాజంలో జరిగే రుగ్మతను ప్రశ్నించాలని అన్నారు. ఉన్న స్వేచ్ఛను ఉపయోగించుకొని మంచి సమాజం కోసం విద్యార్థులు కృషి చేయాలనీ సూచించారు. మరో అతిధి గుత్తుల మురళీధరరావు విద్యార్థులు తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను ఆర్ టి ఐ ద్వారా వెలుగులోకి తీసుకురావచ్చని అన్నారు. గార్డ్స్ జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ చట్టాన్ని ఉపయోగించి పాలనలో పాదదర్శకత తీసుకురావచ్చని మంచి సమాజ నిర్మాణంలో విద్యార్థులు పాలీ భాగస్తులు కావాలని ఆర్ టి ఐ వినియోగించడంలో సందేహాలు వస్తే సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో , మాజీ కార్పొరేటర్ పిల్లి నిర్మల, డాక్టర్ వై స్వర్ణ శ్రీ, కుసుమ గాంధీ, రాజ్ కుమార్ , ఎం రవికృష్ణ, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుల కుటుంబాలకు నగదు పురస్కారాలులి



**భీమవరం, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భీమవరం లో ఈరోజు స్వాతంత్ర పోరాటంలో ఎందరో తమ ఆస్తులు, కుటుంబాలు, ప్రాణాలు పోగొట్టుకొని స్వతంత్ర భారతదేశం కోసం పోరాటం చేసి మనకు స్వేచ్ఛ, స్వాతంత్రాలు కల్పించారని, వారిని స్మరించుకుంటూ పాత తరాన్ని గౌరవించాలనే ఉద్దేశంతో, ఆ తరం కుటుంబాలకు చెందిన వారిని గౌరవించడం స్ఫూర్తిదాయక కార్యక్రమమని పలువురు అన్నారు. విజ్ఞాన వేదిక సేవా సంస్థ అల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ చిమటా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు చెందిన కోటమర్తి దత్తు, పోతిరెడ్డి పెద్దిరాజు, సారపురెడ్డి గోవింద్ లకు నగదు సత్కారాలు భీమవరం, %బ్యా%. స్ట్రీట్ లోని అడబాల చంద్రావు మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ప్రాంగణంలో అందించారు. నిర్వాహకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ గుంటూరుకు చెందిన సామాన్ రైతు స్వర్గీయ చిమటా నారాయణ గౌడ్ పేరిట వారి కుమారుడు %ఎతీ%.చిమటా యుగంధర్ స్థాపించిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు చెందిన ఐదుగురు వ్యక్తులకు నగదు పురస్కారాలు అందించి సత్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థల నాయకులు %ూ%. రమేష్,అరసవల్లి సుబ్రహ్మణ్యం, న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం, ఇందుకూరి శివాజీ వర్మ, టిడిపి లీగల్ సెల్ నీలాతి రమేష్, పస్తుల రామకృష్ణ, మోటేపల్లి రామకృష్ణ లు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో చిత్ర నిర్మాణం సాగింది!

## అర్జున్ చక్రవర్తి చిత్ర బృందం!



**భీమవరం , ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఒక సాధారణ యువకుడు క్రీడా స్ఫూర్తితో ఉన్నత శిఖరాల అధిరోహించేందుకు ఎన్ని కష్టాలు ఎదుర్కొనైనా తనం తాను నిరూపించుకొని దేశం గర్వించే గొప్ప క్రీడాకారుడుగా ఎదుగుతాడు అని చూపించే విధంగా అర్జున్ చక్రవర్తి చిత్ర నిర్మాణం సాగిందని చిత్రం యూనిట్ పేర్కొంది. త్వరలో విడుదల కానున్న అర్జున్ చక్రవర్తి చిత్రం యూనిట్ చిత్ర ప్రమోషన్ లో భాగంగా శనివారం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కు విచ్చేశారు. ఈ ప్రాంతానికి చెందిన నిర్మాత గుబ్బల శ్రీను నిర్మాణ పర్యవేక్షణలో వచ్చిన చిత్ర బృందానికి ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్లో చిత్ర బృందాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణ రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్ దిలీప్ చక్రవర్తి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హీరో విజయ్ రామరాజు మాట్లాడుతూ భీమవరం ప్రాంతానికి చెందిన తను ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని ఆరు సంవత్సరాలు విరామ మెరుగుకుండా కష్టపడి పని చేశాను అన్నారు. డూప్ సన్నివేశాలు లేకుండా ప్రతి సన్నివేశం తను స్వయంగా నటించానని, ఇది విద్యార్థి లోకం మెచ్చుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 29వ తేదీ స్పోర్ట్స్ డే సందర్భంగా చిత్రం విడుదలకు సలహాలు చేస్తున్నామని క్రీడా స్ఫూర్తికి ఈ సినిమా ఆదర్శంగా నిలుస్తుందని హీరో విజయరామరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త గుబ్బల తమ్మయ్య ,డాక్టర్ వి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి దర్శకుడుగా విక్రాంత రుద్ర ,మ్యూజిక్ డైరెక్టర్ గా విజ్ఞాస్ భాస్కరన్, వ్యవహరిస్తున్నారు. హీరోయిన్ గా కేరళకు చెందిన సిజరోజ్, ఇతర పాత్రలో ప్రముఖంగా దయానంద రెడ్డి, దుర్గేష్ నటించినట్లు నిర్మాత గుబ్బల శ్రీను చెప్పారు.

### కలిదిండిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




**ఏలూరు ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఈరోజు గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ గారు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి గారు మరియు ఏలూరు %=ఐఉ% అచ్యుత అంబరీష్ గార్లతో కలిసి కలిదిండి మండలం కలిదిండిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు శుభ్రత పరిశుభ్రతపై అవగాహన కలిపించారు. అలానే పాఠశాల లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసారు. అనంతరం పాఠశాల నుంచి కలిదిండి ప్రధాన సెంటర్ వరకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో %చీణూ% నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సాధికారతకు సిఎం చంద్రబాబు

## ఎల్లప్పుడూ పెద్దపీట




**చింతలపూడి, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారన్నారని, మహిళా సాధికారతఅనే ఆలోచన ముఖ్యమంత్రి మనసుకు దగ్గరగా ఉంటుందని దీనిలో భాగంగానే ఆనాడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటును ఇచ్చారు చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ చింతలపూడి మండలం పోతునూరు గ్రామంలో సొసైటీ వద్ద స్త్రీ శక్తి"మహిళా కు ఉచిత బస్సు, సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం నిర్వహించారు.మహిళలు సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం తోడ్పడుతుందన్నారు.మహిళలు ఎవరూ ఖాళీగా ఉండవద్దు అనీ, ఏదో ఒకటి నేర్చుకోవాలని, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.గ్రామీణ మహిళలు, కళాశాలలకు వెళ్లే బాలికలు, వయసులో ఉన్న మహిళలకు ఈ పథకం ప్రయోజనంగా ఉంటుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 3 వేళ పెన్షన్ నాలుగు వేలకు, దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు , రైతు భరోసా కింద రూ.7 వేలు, తల్లికి వందనం పేరిట రూ.13 వేలు అందజేయడంతో పాటు, నేడు మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.ఎన్డీఏ కూటమిలో అభివృద్ధి, సంక్షేమం రెండు ముందడుగు వేశాయన్నారు. సూపర్ సిక్స్ హామీలను అన్నింటిని సంవత్సరంలోపే అమలు చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంపొందేలా మహిళా సాధికారతను ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ ఆలోచనే స్త్రీ శక్తి పథకం అన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర కోట్ల మందికి ఉచిత బస్సు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కుటుంబ బంధాలు బలపడతాయన్నారు.కూటమి ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ఆలోచన చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు

## జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

### జిల్లా కె.వెట్రిసెల్వి

**ఏలూరు,ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



జిల్లా కలెక్టరేటులో శనివారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ నేతలు ఎంతమంది ఉన్నను ప్రజాభిమానాన్ని చూరగొనేది మాత్రం కొందరేనని, అలాంటి కొద్దిమంది నేతల్లో టంగుటూరి ప్రకాశం పంతులు చిరస్మరణీయులుగా నిలుస్తారని అన్నారు.ఆంధ్రకేసరిగా స్వాతంత్ర్య సమరాగ్నిని రగిలించి,తెలుగు నేలను ఉగ్రూతలూగించి స్వాతంత్రోద్యమ బాట పట్టించారన్నారు.తన యావదాస్తిని ఉద్యమానికే ధారపోసిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నేడు ఊరువాడా జరుపుకుం టోందన్నారు.టంగుటూరి ఆంధ్రకేసరిగా ప్రసిద్ధి చెందారని ఆంధ్రరాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా చేశారని భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ముఖ్య పాత్ర పోషించారన్నారు.తన జీవితాన్ని దేశం కోసం, ప్రజలు కోసం అంకితం చేశారన్నారు. తెలుగు వారిలో స్వాతంత్ర్య జ్వాల రగిలించిన ధీరోదాత్తుడు, త్యాగమూర్తి టంగుటూరి ప్రకాశం పంతులన్నారు.ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన విషయాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు గుర్తు చేశారు.ఆయన పేరును ప్రకాశం జిల్లాగా నామకరణం చేయడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంటు కె.చల్లన్నదొర, రెవిన్యూ ఉద్యోగులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.జిల్లా సమాచార శాఖ,ఏలూరు నుండి జారీ చేయడమైనది.

## కొల్లేరు ప్రాంతం వరద ముంపు బారిన పడకుండా ఉప్పుటేరు ప్రక్షాళన పనులు పూర్తి చేస్తాం.

### ఉప్పుటేరు ప్రక్షాళన పనులు మరియు నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా పరిశీలన



**ఏలూరు/కైకలూరు,ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

ఉప్పుటేరు ప్రక్షాళన పనులు మరియు నీటి ప్రవాహాన్ని శనివారం గురువాయిపాలెం పంచాయితీ మధ్యానిగూడెం, చిన్న తాడినాడ, సోమేశ్వరం,ఉప్పుటేరు గ్రామాలు, ఉప్పుటేరు,తదితర ప్రాంతాల్లో ప్రక్షాళన పనులు మరియు గుర్రపుడెక్క,కిక్కిస తొలగింపు పనులను అధికారులు, ఇంజనీరింగు బృందం,నీటి సంఘాలు చైర్మన్లు, డైరెక్టర్లుతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏ ఒక్క గ్రామం వరద ముప్పు బారిన పడకుండా ఉప్పుటేరు ప్రక్షాళన పనులు వేగవంతం చేయాలని ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామం ముప్పు బారిన పడటానికి వీల్లేదని, అందుకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తుందన్నారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో కొల్లేరులోకి పెద్ద ఎత్తున వరద చేరుతుందని అన్నారు. ఈ నీరంతా ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళ్ళవలసి ఉందని, అయితే గుర్రపు డెక్క, తూడు మేటలు వేయటం వలన ఈ ప్రవాహానికి విఘాతం కలిగిస్తుంది అన్నారు. ఉప్పుటేరు ప్రక్షాళన పనులు పూర్తిచేసి ఈ ప్రాంత వాసులకు ఎటువంటి ముప్పు బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పుటేరు ప్రక్షాళనకు శాసనసభ ఉపసభాపతి,ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, భీమవరం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, 50 సంవత్సరాలలో జరగని ఉప్పుటేరు ప్రక్షాళన పనులు ఈ ప్రాంత వాసులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఇంజనీరింగు బృందం,అధికారులు, నీటి సంఘాలు నాయకులు సంయమనంతో పని చాలా తొందరగానే జరుతుందని సంతోషం వ్యక్తం చేశారు.అలానే నియోజక వర్గంలోని డ్రైన్లలో కూడా ఎక్కడ గుర్రపుడెక్క గాని తూడు గాని లేకుండా ఎప్పటికప్పుడు మెషిన్లతో మరియు గట్ల మీద మెషిన్లతో రాత్రి పగలు అధికారులు, నాయకులు చిత్తం శుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. ఉప్పుటేరు ప్రక్షాళన పనులు వేగవంతంగా సాగుతున్నాయని ముంపుకు ఎక్కడ కూడా ఆస్కారం ఉండదని నీటి ప్రవాహం బాగానే ఉందని రాబోయే రోజులలో మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వీరి వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష,పిషరీష్ డిడి బి.నరసయ్య,ఇంజనీరింగు బృందం, తహశీల్దారు యం.డి ఇబ్రహీం, ఇంచార్చి యంపిడివో ఆర్.ఫణీంద్ర, నీటి సంఘాలు చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా సమాచార శాఖ,ఏలూరు నుండి జారీ చేయడమైనది.

## బొద్దన్నపల్లి లో సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించి మంత్రి పార్థసారధి



**ఏలూరు, ఆగష్టు, 23(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు అగిరిపల్లి మండలం శోభనాపురం శివారు బొద్దన్నపల్లి కి చేరుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ప్రజలు మంత్రికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. గ్రామ సచివాలయం నుండి శివాలయం వరకు ఉన్న రోడ్డు అధ్వాన్న పరిస్థితిలో ఉందని, గ్రామంలో డ్రైనేజీ సక్రమంగా లేక మురుగు నిల్వ ఉంది దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యపై మంత్రి వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు,డ్రైన్ల మరమ్మత్తులపై వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ, అదేవిధంగా గ్రామంలోని డ్రైన్లు అన్ని పూడిక తీయాలని, డ్రైన్లలో దోమల వ్యాప్తి జరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో దోమల వ్యాప్తి నివారణకు ఫాగ్గింగ్ చేయించాలని, రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ భార్గవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యామిని కృష్ణప్రియ, స్థానిక ప్రముఖులు వేణు, పాల్గొన్నారు. జిల్లా సమాచార శాఖ, ఏలూరు జిల్లా, ఏలూరు వారిచే జారీ చేయబడినది

## కైకలూరులో ఎరువుల దుకాణాలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు

**ఏలూరు/ కైకలూరు, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**




కైకలూరు మండలం కైకలూరులో శనివారం శ్రీవాసవి ఆక్వా రైతుబజారు,ఏ టు జెడ్ ఆక్వా బజారు మరియు ఏ టు జెడ్ ఆక్వా గోడౌన్ ను సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు. స్టాకు రిజిస్టర్లను,స్టాకుగోడౌన్ ను పరిశీలించి స్టాకు రిజిస్టరు ప్రకారం సరుకును పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎరువుల సరఫరాపై ముఖ్యంగా యూరియా సరఫరాపై ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని,అలాగే రైతులకు నానో యూరియా మరియు నానో డిఏపి గురించి రైతులకు అవగాహన కల్పించి వారితో వినియోగించాలని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా అక్వా దూకాలను కూడా తనిఖీ చేయడం జరిగిందని,అక్వా సాగులో ఎరువుల వినియోగం గురించి అక్వా రైతులను వివరాలు అడిగి తెసులుకోవడం జరిగిందన్నారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువుల సరఫరా చేయవలసిందిగా మరియు వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం యూరియాను అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని మరియు వ్యవసాయాధికారులు యూరియాని అవసరం మేరకు దఫదఫాలుగా రైతులకు సరఫరా చేయటానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, యూరియాను వ్యవసాయేతర అవసరాలు వినియోగించకుండా అక్రమ రవాణాను నివారించుటకు అంతర జిల్లా మరియు అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.అటువంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, అగ్రికల్చర్ జెడి షేక్ హబీబ్ భాష,డిడి బి.నర్సయ్య, వ్యవసాయ సహాయ సంచాలకును పార్వతి, తహశీల్దారు యం.డి.ఇబ్రహీం, ఇన్చార్జి యంపిడివో ఆర్.ఫణీంద్ర, రైతు బజారు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా సమాచార శాఖ, ఏలూరు నుండి జారీ చేయడమైనది.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
ఆదివారం 24 ఆగస్టు 2025

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

## -కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట ,ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): పరిశుభ్రమైన పరిసరాలు అభివృద్ధికి చిహ్నాలుగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఎమ్మెల్యే అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీని శుభ్రం చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ వారు ప్రతి రోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి చేస్తున్న కృషిని అభినందించారు. వారి వల్లనే పల్లెలు, పట్టణాలు స్వచ్ఛంగా ఉంటున్నాయని కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పరిసరాల్లో చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ, మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, కొప్పిశెట్టి ప్రసాద్,కొవ్వూరి కృష్ణారెడ్డి, కొవ్వూరి అచ్చిరెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# లక్కవరంలో ఎరువుల షాపులను తనిఖీ చేసిన జంగారెడ్డిగూడెం తహసిల్దార్



జంగారెడ్డిగూడెం, ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ఎరువుల షాపుల యాజమాన్యాన్ని కోరారు.అనంతరం రైతులతో మాట్లాడి యూరియా కొరత పై అడిగి తెలుసుకున్నారు

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



లింగపాలెం ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): లింగపాలెం మండలం లో అన్ని గ్రామ పంచాయతీ లలో ఈరోజు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా %వీశీఅంశీశీఐ ఎ్చఎవవఅవ% కార్యక్రమము నిర్వహించి గ్రామంలో ఉన్న డ్రైనేజీ లలో నిలిచిపోయిన నీటిని మరియు రోడ్లపై నిలిచిపోయిన నీటిని తొలగించడం, స్కూల్స్ మరియు అంగన్వాడీ లలో కూడా ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగింది మరియు గ్రామాలలో ఉన్న ప్రజలకు శానిటేషన్ పైన అవగాహన కల్పించడం జరిగినది. సదరు కార్యక్రమములో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారు మరియు డిప్యూటీ సుందరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి %ఎ% వాణి గారు ధర్మాజీగూడెం గ్రామ పంచాయతీ లో పాల్గొన్నారు...

## క్షీర రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, శ్రీ జస్టిస్ బి. కృష్ణ మోహన్ దంపతులు



పాలకొల్లు,ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు క్షీర రామలింగేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, శ్రీ జస్టిస్ బి. కృష్ణ మోహన్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారి ముత్యాల శ్రీనివాస్ మరియు సిబ్బంది ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేసి, వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ప్రిన్సిపల్ చీఫ్ జస్టిస్ జియావుద్దీన్, కోర్టు సూపర్ఇండెంట్ శ్రీనివాస్, పాలకొల్లు తాసిల్దార్ వై. దుర్గా కిషోర్, పాలకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిని కుమార్, ఆలయ సూపర్ఇండెంట్ వాసు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలోబ భాగంగా ర్యాలీ

## పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు







అమలాపురం,ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అమలాపురం కిమ్స్ ఆస్పత్రి నుండి ఎర్ర వంతెన వరకు జరిగిన జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రి రామస్వామి, అమలాపురం మున్సిపాలిటీ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, ఏడిద శ్రీను, అశెటి ఆది బాబు, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, పాలమూరి ధర్మపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు

## అమలాపురానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరు నేపథ్యంలో

# థాంక్యూ సీఎం సార్ థాంక్యూ లోకేష్ సార్










అమలాపురం,ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): అమలాపురానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు చెబుతూ స్థానిక గడియార స్తంభం తమ సెంటర్లో ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో విద్యార్థులు కూటమి నాయకులు థాంక్యూ సీఎం సార్ థాంక్యూ లోకేష్ సార్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో %ఙజమీ% చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రి రామస్వామి, చింతా శంకరమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మిబాబ్జి, పాలమూరి ధర్మపాల్, వలవల శివరావు, బొర్రా వెంకటేశ్వరరావు, వలవల పచ్చిమాల యకొండలు, నల్లా సుబ్బారావు, అవుపాటి గోపాల్, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, జనసేన నాయకులు ఏడిద శ్రీను, %=ణూ% ప్రసాద్, మంతెన సురేష్ రాజు, నల్ల మల్లిబాబు, గెల్లా మీనా కుమారి, పేరూరి విజయలక్ష్మి, కూటమి నాయకులు కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించిన పేరూరు హై స్కూల్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం, ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించిన పేరూరు హై స్కూల్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఆనందరావు మరియు జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ గారు, ఆర్డీవో మాధవి గారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రి రామస్వామి, రాష్ట్ర sc సెల్ ఉపాధ్యక్షులు పాలమూరి ధర్మపాల్, మంథా ఫణి, దున్నలా దుర్గా, నల్లా చిట్టి మరియు తదితరులు పాల్గొన్నారు







తాడేపల్లిగూడెం, ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): మాజీ హోమ్ మంత్రి, గోపాలపురం నియోజకవర్గం వైస్సార్సీపీ కన్వీనర్ తానేటి వనిత, శ్రీనివాస్ దంపతులను వైస్సార్సీపీ నాయకులు, లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ తాడేపల్లిగూడెం లోని వారి నివాసంలో శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి బాబురావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వనిత దంపతులను పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరితో పార్టీ నేతలు సొంగా చినబాబు, సింగిరెడ్డి అశోక్, పార్టీ అభిమాని సొంగా వెంకటేశ్వరరావు ఉన్నారు.

# అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు పేద విద్యార్థులకు వరం

## - ఎమ్మెల్యే ఆనందరావుకు అభినందనలు చెబుతూ హర్షం వ్యక్తం చేసిన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు



అమలాపురం,ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురంనకు జిల్లా నలుమూలల నుండి ఉన్నత విద్య అభ్యసించడానికి జిల్లా కేంద్రానికి ఎంతో మంది నిరుపేద విద్యార్థులు వస్తున్న నేపథ్యంలో అమలాపురంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఈ నేపథ్యంలో గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం %ూణూఖ% సుదీర్ఘమైన పోరాటం నిర్వహించిందని అధికారులు ప్రజా ప్రతినిధులకు అనేక సార్లు విన్నవించి విద్యార్థులతో ఉద్యమం చేసిన నేపథ్యంలో ఉద్యమ ఫలితంగా పేద విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు చేసిన కృషి. పట్టుదల వలన నేడు అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని పేద విద్యార్థులకు వరంగా మారిందని ఆర్థికపరమైన ఇబ్బందుల వలన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో వేలకు వేలు ఫీజులు కట్టలేక ఉన్నత విద్యకు దూరమవుతున్న నిరుపేద విద్యార్థుల్లో ఆనందం కలిగించిందని 75 సంవత్సరాల డిగ్రీ కళాశాల కల ఫలించిందని %ూణూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు తెలిపారు ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆనందరావు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారికి %ూణూఖ% విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం మరియు అమలాపురం పరిసర ప్రాంత విద్యార్థులు. ప్రజలు. మేధావుల తరఫున అభినందనలు తెలియజేశారు జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పాలిటెక్నిక్ ఐటిఐ ఇంజనీరింగ్ కళాశాల లాంటి విద్యాసంస్థలు ఏర్పాటు చేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడవలసిందిగా తిరుపతిరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ అమలాపురంలో ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పేద విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# నవ ప్రపంచాన్ని నిర్మించే శక్తి యువతకే సొంతం

## -ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి



**తాడేపల్లిగూడెం, ఆగస్ట్ 23 (తెలుగురాష్ట్రం విలేకరి):**
నవ ప్రపంచాన్ని సృష్టించే శక్తి యువతకే సొంతమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. ఫోర్జ్ అలుమినస్ ఆధ్వర్యంలో ఏపీ నిట్, శశి ఇంజినీరింగ్ కళాశాల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఫోర్జ్ ఇన్స్పైర్ ఏ కెరీర్ అండ్ కార్పొరేట్ ఫెస్ట్ శనివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విభిన్న ఆలోచనలు ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలని, అవి వారి వ్యక్తిత్వానికి మెరుగులు దిద్దేలా ఉండాలన్నారు. నైపుణ్యం, సాంకేతికత కలిస్తే ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చని చెప్పారు. విద్యార్థులు కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ వంటి సాంకేతికతలపై పట్టు సాధిస్తే ఉన్నత స్థానాలకు సులభంగా చేరుకోవచ్చని వివరించారు. డీన్ స్టూడెండ్స్ కెరీర్ అలుమ్ని అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ వీరేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన భవిష్యత్తు కోసం కలలు కంటూ వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలని వివరించారు. శశి ఇంజినీరింగ్ కళాశాల ఉపాధ్యక్షుడు నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా సాఫ్ట్ స్కిల్స్, కోడింగ్, సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించాలని వివరించారు. మెర్సిడెస్ బెంజ్ కంపెనీ సీనియర్ ఇంజినీర్ (బెంగళూర్) అయ్యర్ భట్టాచార్య, టి హబ్ డైరెక్టర్ (హైదరాబాద్) అవినాష్ కేదార్, ఫ్యూజీ టెక్ ఉపాధ్యక్షుడు (హైదరాబాద్) చాణిక్య వేలాది, ఫోర్జ్ అలుమినస్ కంపెనీ ప్రతినిధి రేణికుంట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ స్టార్టప్ ఏర్పాటుకు కావలసిందల్లా సృజనశీలతేనని వరించారు. ట్రైనింగ్ ప్లేస్ మెంట్ సెల్ అసోసియేట్ డీన్ డాక్టర్ పి.శంకర్ ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి హాజరైన వెయ్యి మందికిపైగా విద్యార్థులు ప్యానల్ డిస్కషన్, కోడథాన్, రోబోటిక్స్, జన్ ఏఐ, ఐఓటి, గేమ్స్ డెవలప్మెంట్ వర్క్ షాప్ లు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాత్రి నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు కనువిందు చేశాయి.మావియాన్ కంపెనీ (రాజమండ్రి) నిర్వహించిన డ్రోన్ ఎక్స్ పో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రైతులు తమ పంట పొలాలకు పురుగు మందులు పిచికారీ చేసుకునేందుకు ఈ డ్రోన్ ఎంతగానో సహాయపడుతుంది. 16000 ఎం.ఏ.బి సామర్థ్యం గల ఈ డ్రోన్ పై 10 లీటర్ల మందును పిచికారీ చేసుకోవచ్చు. దీనివల్ల రైతులకు సమయం కలిసివస్తుంది.శశి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన జి.దేవిశ్రీప్రసాద్, కే. వినయ్ కుమార్, జి.వంశి, కే. రవికుమార్ కలిసి ఉష్ణోగ్రత షెల్టర్ లో స్టాండ్ అలోన్ ఇల్యూమినేషన్ ఎనర్జీ సిస్టం ఆధారిత పోర్టబుల్ లిథియం అయాన్ బ్యాటరీ ప్రాజెక్టును నిర్వహించారు. ఇందులో లిథియం బ్యాటరీ, డీసీ కన్వర్టర్, సోలార్ ప్యానల్, బి.ఎం.సి సిస్టమ్, ఎల్ఈడి బల్బులను ఉపయోగించారు. ఈ బ్యాటరీకి గ్రిడ్, సోలార్ నుంచి విద్యుత్ ను ఛార్జ్ చేసుకోవచ్చు. ఈ బ్యాటరీ తక్కువ బరువు ఉండటం వల్ల ప్రచారానికి, వరదల సమయంలో ఉపయోగించుకోవచ్చు.

# మెగా డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన పోలీస్ కానిస్టేబుల్



**కళ్యాణదుర్గం, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం విలేకరి):**
పోలీస్ కొలువులో ఉంటూనే డీఎస్సిలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ కొలువును సాధించిన దాదాపీర్. మెగా డీఎస్సీ ఫలితాల్లో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని కుమ్మర వీధికి చెందిన ఎమ్. మహబూబ్ పీర కుమారుడు దాదాపీర ఐదేళ్లుగా పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి... ఉపాధ్యాయ వృత్తి పై ఉన్న గౌరవంతో మెగా డీఎస్సిలో పరీక్ష రాసి సత్తా చాటారు. ఇప్పటికే పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నారు. పుట్లూరు, పెద్దపప్పూరు, యాడికి మండలాల్లో పనిచేశారు. ప్రజల రక్షణలో కీలకంగా పనిచేస్తూ లక్ష్యాన్ని మరవకుండా టీచర్ జాబ్ సాధించారు.ఈ సందర్భంగా తల్లీ దండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. మిత్రులు, బంధువులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే సత్యప్రభ



**రౌతులపూడి, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో పాల్గొనడానికి జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా సామర్లకోటలో జిల్లా నాయకులతో కలిసి స్వాగతం పలికారు. అనంతరం పెద్దాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా నాయకులతో కలిసి స్వచ్ఛతా ర్యాలీ, మ్యాజిక్ డ్రైన్ ప్రారంభోత్సవం వంటి వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**- ప్రతి ఏడాది వేలాది విగ్రహాలు అందించడం అభినందనీయం .. మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఎమ్మెల్యే అంజిబాబు - భీమవరం జైత్ర బిజినెస్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో "5 వేలు వినాయక ప్రతిమలను" పంపిణీ చేసిన మోషేన్ రాజు, ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం విలేకరి):**
పర్యావరణ పరిరక్షణకు సమిష్టగా కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జైత్ర బిజ్ సొల్యూషన్స్ (భీమవరం డాట్ కామ్), వెస్ట్ బెర్రీ స్కూల్, శ్రీభగవాన్ ట్రేడర్స్ ఆధ్వరంలో "5 వేల ఉచిత మట్టి వినాయక ప్రతిమ"లను జెపి రోడ్డులోని శ్రీభగవాన్ ప్లాజా వద్ద మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఎమ్మెల్యే అంజిబాబు, చేతులమీదుగా పంపిణి చేశారు. మండలి చైర్మన్ మోషేన్ రాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రతిక్షణం వాతావరణ కాలుష్యంతో మనిషి జీవిస్తున్నాడని, శబ్ద, జల వాయువు కాలుష్యాలతో అంతుపట్టని వ్యాధులు సంక్రమిస్తున్నాయని, వినాయక చవితి పూజలో మట్టి విగ్రహాలతోనే పూజించి పర్యావరాన్ని కాపాడాలని అన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ భారతీయులందరూ సంప్రదాయంగా జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి అని, ఆ చవితి వేడుకలకు వేలాది విగ్రహాలను ఉచితంగా అందించడం గొప్ప విశేషమని, గత 13 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు సుబ్బరాజును అభినందించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం.. అనే నినాదంతో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, శ్రీభగవాన్ ట్రేడర్స్ నడింపల్లి వెంకట రామరాజు, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను మట్టి విగ్రహాలతోనే చేయాలనీ, జైత్ర బిజినెస్ సొల్యూషన్స్ సంస్థ గత 13 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కలిదిండి బంగార్రాజు, శివరామరాజు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, కొమ్ము శ్రీనివాస్, ఆశా కిరణ్, వెస్ట్ బెర్రీ స్కూల్, ఆదిత్య స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దాయిలకు శిక్షలు పడేలా సమర్థంగా పని చేయాలని సూచించారు.





**ఏలూరు జిల్లా ,ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం విలేకరి):**
ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ ఎన్ సూర్య చంద్రరావు గారు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో గల సమావేశ మందిరంలో ఈ రోజు అనగా 23.08.2025 వ తేది నాడు కోర్టు మానిటరింగ్ సభ్యులతో సమీక్ష సమావేశం ను నిర్వహించినారుఅదనపు ఎస్పీ అడ్మిన్ గారు ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ లకు చెందిన కోర్టు మానిటరింగ్ సభ్యులతో మాట్లాడుతూ కేసుల విచారణ వేగంగా జరగాలంటే సాక్షులను సమయానికి హాజరు చేయడం అనివార్యమని తెలిపారు.ముద్దాయిలకు శిక్షలు పడేలా సమర్థంగా పని చేయాలని సూచించారు.నేరస్తులు శిక్ష తప్పించుకోకూడదని, బాధితులు న్యాయం పొందేలా ఉండాలన్నారు.కోర్ట్ మానిటరింగ్ సెల్ సభ్యులకు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గారి సూచనలుప్రతి రోజు కోర్టులో జరిగిన ప్రక్రియను డాక్యుమెంట్ చేసి స్టేషన్ అధికారి స్థాయికి నివేదించాలని సూచించారు.కోర్ట్ మానిటరింగ్ సెల్ సభ్యుల వారి యొక్క విధి నిర్వహణపై వ్యక్తి గతంగా ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమములో %ఇజ=దీ% ఇన్స్పెక్టర్ శ్రీ హబీబ్ భాషా గారు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితకాలం పోరాడిన త్యాగధనుడు సురవరం సుధాకర్ రెడ్డి... సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్.

**ఏలూరు జిల్లా ,ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం విలేకరి):**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితకాలం పోరాడిన త్యాగధనుడు సురవరం సుధాకర్ రెడ్డి... సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్ అధ్యక్షతన సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో పనిచేయడానికి స్ఫూర్తిని ఉత్సాహాన్ని కలిగించిన మహోన్నత వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వెనుకబడిన మహబూబ్ నగర్ జిల్లాలో జన్మించి, కర్నూలులో విద్యాభ్యాసం చేస్తూ, ప్రజలు పడుతున్న కష్టాలు ఇబ్బందులు తొలగించడం పోరాటాల ద్వారానే సాధ్యపడుతుందని నమ్మి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర పుస్తకం రచించిన సురవరం ప్రతాపరెడ్డి సుధాకర్ రెడ్డికి పెదనాన్న అవుతారని ఆయన స్ఫూర్తితో సుధాకర్ రెడ్డి విద్యార్థి ఉద్యమంలో విస్తృతంగా పనిచేసి



అంచలంచెలుగా రాష్ట్ర కార్యదర్శిగా,జాతీయ కార్యదర్శిగా ఎదిగారని తెలిపారు,అనంతర కాలంలో నల్లగొండ జిల్లా నుండి రెండు సార్లు పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన సుధాకర్ రెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి ప్రధాన కార్యదర్శిగా తన విశేష ముద్రను చూపిస్తూ ఏడు సంవత్సరాలు పని చేయడం ద్వారా ఈ దేశంలో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు.వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న సమయంలో వేలాది ఎకరాల భూములను పోరాడి పేదలకు దక్కించడంలో సఫలీకృతమయ్యారని తన జీవిత కాలమంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసిన సురవరం సుధాకర్ రెడ్డి త్యాగధనుడని కొనియాడారు. ఆయన మన ముందు ఉంచిన ఆశయాలను లక్ష్యాలను సాధించడమే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఆశయాల సాధనకు పనిచేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితకాలమంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను, పోరాటాలను రూపకల్పన చేయడం ద్వారా ప్రజల కోసం పనిచేశారని కొనియాడారు.ఆయన చూపించిన మార్గంలో భవిష్యత్తు ఉద్యమంలో పనిచేయడం ద్వారా ఆయన మన ముందు వదలి వెళ్ళిన ఆశయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, శాయన అభిలాష్ కుమార్, గొర్లి స్వాతి కొండేటి బేబీ, ఉప్పులూరి లక్ష్మి, భజంత్రీ శ్రీనివాసరావు, ఆటోనగర్ అధ్యక్షులు అరుణ తార నాగేశ్వరరావు, బళ్ల కనక దుర్గారావు,తంగెళ్ల మూడి శాఖ కార్యదర్శి ఎం.ఏ హకీమ్, కొండేటి రాంబాబు, ఉప్పులూరి రవి,బేతా శంకర్, భవాని, పూజ్య లక్ష్మీ అరుణ, బి కృష్ణ ప్రసాద్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# 4వ శనివారం స్వచ్ఛాంద్రా కార్యక్రమాలకు సిద్ధం కావాలి

**-స్వర్ణాంధ్ర కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ నమోదు ప్రక్రియ సత్వరమే పూర్తి చేయాలి -స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు సాధనలో జిల్లా రాష్ట్రంలో ముందు ఉండాలి-జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**







**భీమవరం: ఆగస్టు 22, (తెలుగురాష్ట్రం విలేఖరి):**
ఈ నెల 23న 4వ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా స్వచ్ఛాంద్రా కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నుండి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వర్ణాంధ్ర కి పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, స్వచ్ఛ్ ఆంధ్ర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వారం డ్రైన్ క్లీనింగ్ , పారిశుధ్యం ప్రధానాంశంగా తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమల నివారణకు మందులు స్ప్రే చేయడం, నీటి నాణ్యతలను పరీక్షించడం, పాఠశాలల్లో హాండ్ వాష్ పై అవగాహన కలిగించడం తదితర కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛాంద్రా కార్యక్రమాల్లో స్వచ్ఛాంద్రా సంస్థలు, డ్వాక్రా మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా స్వచ్ఛత పారామీటర్స్ ఆధారంగా ప్రతి జిల్లాకు వివిధ కేటగిరీల కింద ప్రభుత్వం 55 స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అక్టోబర్ 2 తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ అంగన్వాడీలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛ బస్ స్టేషన్, స్వచ్ఛ రైతు బజార్, స్వచ్ఛ హాస్టల్, స్వచ్ఛ పరిశ్రమ, బెస్ట్ స్వచ్ఛ ఎన్జీవో, బెస్ట్ వారియర్, బెస్ట్ స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ కేటగిరిలలో అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేస్తుందన్నారు. స్వర్ణాంధ్ర కి పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ నమోదు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలులో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి శాఖకు సంబంధించి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను మాసం, త్రైమాసిక,అర్థ వార్షిక, వార్షిక పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ ప్రగతిని నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం మండల, జిల్లా స్థాయి పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నదని కావున అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి,ఎప్పటికప్పుడు డేటాను కచ్చితంగా, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలన్నారు. 2024- 25, 2025 -26 రెండు సంవత్సరాలకు సంబంధించి డేటాను రెండు రోజుల్లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి మొగలి వెంకటేశ్వర్లు, సిపిఓ కె.శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డిఎం అండ్ హెచ్ ఓ జి.గీతాభాయ్, డిఎస్ఓ ఎస్.సరోజ, తదితరులు పాల్గొన్నారు.జిల్లా సమాచారం శాఖ, భీమవరం నుండి జారీ చేయడమైనది.ఏలూరు/కుక్కునూరు, ఆగష్టు, 22 బీ వరద ముంపు ప్రాంతాల నుండి వరద సహాయ కేంద్రాలలోని బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం పలు చర్యలు తీసుకుంటోంది. దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద సహాయక కేంద్రంలో ప్రజలకు ఎటువంటి త్రాగునీటి సమస్య లేకుండా ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నారు. కుక్కునూరు మండలం మడికట్ల గ్రామంలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కాయగూరలు రెవిన్యూ, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, నివాసిత ప్రాంతాల ప్రత్యేక సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి అందిస్తున్నారు. సహాయక చర్యలను జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి పర్యవేక్షిస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుక్కునూరు మండలంలోని వివిధ గ్రామాలకు 1100 కాయగూరలు అందించారు. ఉల్లిపాయలు 350 కేజీలు, బంగాళాదుంపలు 355 కేజీలు, టమాటాలు 250 కేజీలు, పచ్చి మిర్చి 250 కేజీలను ప్రజలకు అందించారు. జిల్లా సమాచార శాఖ, ఏలూరు జిల్లా, ఏలూరు వారిచే జారీ చేయబడినది

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## రెండవ రోజు సత్యసాయి కార్మికుల నిరసన



**పోలవరం, ఆగస్టు 23 (తెలుగు రాష్ట్రం విలేకరి):** అర్ధాకలితో అల్లాడుతుతున్న శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్, వర్కర్స్ 11నెలల 15రోజుల వేతన బకాయిలు తక్షణమే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టిసం (కన్నాపురం అడ్డరోడ్డు) వద్ద శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్, వర్కర్స్ బకాయి వేతనాలు కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ బృందం మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి 17 మండలాల్లో 200 గ్రామాలలో సుమారు 6లక్షల మంది ప్రజలు సురక్షిత మంచినీటిని సద్వినియోగం చేసుకుంటున్నారని గుర్తు చేశారు.ఈ పథకంలో 18ఏళ్లుగా 110 మంది కార్మికులు పనిచేస్తున్నా కార్మికుల సంక్షేమం ఈ పాలకులకు పట్టడం లేదని విమర్శలు చేశారు.11నెలల వేతనాలు బకాయిలు ఉంటే కార్మికులు కుటుంబాలు ఎలా గడుస్తాయని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సుదీర్ఘ కాలంగా ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వాలు ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్,ఈఎస్ఐ,పి ఎఫ్,వంటి సదుపాయాలు నేటికీ కల్పించకపోవడం బాధాకరం అన్నారు.ఎన్నికలకు ముందు శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న కార్మికులను దత్తత తీసుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పైబడిన కార్మికులను గాలికి వదిలేయడం ఈ కూటమి ప్రభుత్వంకు తగదని అన్నారు.బకాయి వేతనాలు కోసం నిరసన చేస్తున్న కార్మికులతో ప్రభుత్వం,అధికారులు తక్షణమే చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. లేని పక్షంలో కలసి వచ్చే సంఘాలు,ప్రజానీకంతో కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు.అనంతరం దీక్షా శిబిరం నుంచి పోలవరం ఏటిగట్టు సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ అనంతరం మానవహారం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జి శివ సత్యనారాయణ, సెక్రటరీ ఎ సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ బొంత ప్రసాద్,ఉప కార్యదర్శి యం శ్రీనివాస్,సి హెచ్ పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వెంకటరమణ స్వాగతం



**పెద్దాపురం, ఆగస్ట్ 23(తెలుగురాష్ట్రం విలేకరి):** పెద్దాపురం నియోజవర్గంలో 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుకి పెద్దాపురం నియోజకవర్గం టిడిపి పరిశీలకులు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ సాదర స్వాగతం పలికారు. శనివారం నాడు పెద్దాపురంలో హెలీప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా చంద్రబాబును కలిసిన వెంకటరమణ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పెద్దాపురం నియోజకవర్గ పరిస్థితిపై చంద్రబాబు నాయుడుకి వెంకటరమణ వివరించారు. పెద్దాపురం నియోజకవర్గం పరిశీలకులుగా వెంకటరమణ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు



**రాజమహేంద్రవరం, ఆగస్ట్ 23 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అలాగే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం... వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 39వ డివిజన్ తుమ్మలోవ కమ్యూనిటీ హాల్లో బీసీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ పొందిన సుమారు 200 మంది మహిళలకు ఈరోజు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. నగరంలోని మహిళల కోసం వివిధ ప్రాంతాల్లో ఐదు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నారాయణపురం, తుమ్మలోవ, దబ్బా వారి సత్రం, మున్సిపల్ కాలనీ ప్రాంతాల్లో సుమారు 628 మంది మహిళలు కుట్టు మిషన్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త సెంటర్లు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అర్హత కలిగిన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని గత ఏడాది దీపావళిని నుంచి అందించడం జరుగుతొందని గుర్తు చేశారు. అయితే గ్యాస్ సబ్సిడీ జమ విషయంలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలను అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, సబ్సిడీ సొమ్ము ఇవ్వడం కంటే గ్యాస్ సిలిండర్ అందించేందుకు యోచన చేస్తోందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు... సహకారాన్ని మహిళలు అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బాలకృష్ణారెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య



**ఓజిలి, ఆగస్టు 23 (తెలుగు రాష్ట్రం విలేకరి):** ఓజిలి మండలం కుందాం పంచాయతీ వైయస్సార్సీపీ నాయకులు ఎద్దుల మోహన్ రెడ్డి తండ్రి ఎద్దల బాలకృష్ణా రెడ్డి వయోభారంతో మృతి చెందినారు. వారి పార్దివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుమారుడు ఎద్దుల మోహన్ రెడ్డి గారిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే, కిలివేటి సంజీవయ్య. ఈ కార్యక్రమంలో ఓజిలి మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, సూళ్లూరుపేట ఎంపీపీ మరియు పార్టీ మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి, నాయుడుపేట పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు కలికి మాధవ రెడ్డి, కుందాం పీఏసీఎస్ మాజీ అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎద్దల బాలకృష్ణా రెడ్డి పార్థివదేహానికి నివాళు లర్పించారు.

## స్త్రీ శక్తి పథకం విజయవంతం చేసేందుకు ఎన్డీఏ కూటమి కసరత్తు



**పోలవరం, ఆగస్టు 23 (తెలుగు రాష్ట్రం విలేకరి):** స్త్రీ శక్తి పథకం విజయవంతం చేసేందుకు ఎన్డీఏ కూటమి కసరత్తు , బహిరంగ సభ ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం కొయ్యలగూడెం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగింది. ఎన్డీఏ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశమై రాబోయే స్త్రీ శక్తి పథకం బహిరంగ సభ విజయవంతం అయ్యేలా విస్తృతమైన ఏర్పాట్లపై చర్చ జరిగింది. ఎన్డీఏ కూటమి తరుపున సమావేశానికి హాజరైన నాయకులు ఏడు మండలాల అధికారులతో కలిసి వేదిక నిర్మాణం, రవాణా సౌకర్యాలు, ప్రజలకు తాగునీరు, పార్కింగ్, భద్రత చర్యలు తదితర అంశాలపై సమగ్ర ప్రణాళికలు రూపొందించారు. అనివార్య కారణాల వల్ల ప్రత్యక్షంగా సమావేశానికి హాజరు కాలేకపోయినా పోలవరం ఎమ్మెల్యే బాలరాజు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఫోన్ ద్వారా సభ విజయవంతం అయ్యేలా అధికారులు, కూటమి నాయకులు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మనుగు రవికుమార్, కరాటం ఉమామహేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, మొగపర్తి సోంబాబు, కొండేపాటి రామకృష్ణ, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ కొణతాల





**పోలవరం, ఆగస్టు23 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం మండల కేంద్రంలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ కొణతాల ప్రసాద్ కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ ఆవరణ బయట మురుగునీరు గుంటల్లో డ్రైనేజీలలో దోమల నివారణ మందు స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా కొణతాల ప్రసాద్ మాట్లాడుతూ ఈ వర్షాకాలం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని పరిసరాల పరిశుభ్రత కోసంపారిశుధ్య సిబ్బందికి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కోరసిక శ్రీనివాసు ,ఎంపిడిఒ చెరుకూరి శ్రీనివాస్ బాబు, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ గంగరాజు, కూటమి నేతలు మం గిన కొండ, కుడిదల శ్రీనివాసు, వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిలకడగా గోదావరి నీటిమట్టం



**పోలవరం, ఆగస్టు23(తెలుగు రాష్ట్రం విలేకరి):** గత నాలుగు రోజులుగా ఉధృతంగా ప్రవహించిన గోదావరి శనివారం సాయంత్రానికి నిలకడగా మారింది. ధవలేశ్వరం బ్యారేజీలోకి అదనంగా చేరుకున్న 10,59,893 క్యూసెక్కుల జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు, ధవళేశ్వరం బ్యారేజి దిగువన మొదటి ప్రమాద హెచ్చరిక అమలులో ఉంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 37.50 అడుగులకు తగ్గింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరించారు. పోలవరం ప్రాజెక్టులోకి అదనంగా వస్తున్న 9,63,124 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 32.500 మీటర్లు స్పిల్వే దిగువన 24.000 మీటర్లు నీటిమట్టం నమోదయ్యింది. వరద జలాలు నీటిమట్టం పెరగడంతో పట్టిసీమ శివక్షేత్రం చుట్టూ వరద జలాలు ఆక్రమించారు ఎ. గోదావరి నీటిమట్టం పెరగడంతో కడమ్మ స్లూయిజ్ గేట్లు పూర్తిగా నీటమునిగాయి. ఎగువ కాఫర్ డ్యాం వద్ద వరద బ్యాక్ వాటర్ ప్రభావం వలన అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా గొందూరు మాతృశ్రీ గండి పోశమ్మ ఆలయం నీటమునిగింది. దీంతో దేవాదాయశాఖ అధికారులు ఆలయానికి రాకపోకలు నిలిపివేశారు. కడమ్మ స్లూయిజ్ గేట్లు వరదనీటిలో మునిగి ఉండడం వలన ఏటిగట్టుకి కుడివైపున కడమ్మ కాలువ జలాలు, కొండవాగుల జలాలు గోదావరిలోకి వెళ్ళే మార్గం లేక పంటపొలాలు వరద నీటిలో మునిగి వున్నాయి.

## మహిళ సాధికారతకు చంద్రబాబు పెద్దపీట

### -చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్




**చింతలపూడి, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారన్నారని, మహిళా సాధికారత అనే ఆలోచన ముఖ్యమంత్రి మనసుకు దగ్గరగా ఉంటుందని, దీనిలో భాగంగానే ఆనాడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటును ఇచ్చారని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.చింతలపూడి మండలం పోతునూరు గ్రామంలో సొసైటీ వద్ద స్త్రీ శక్తి"మహిళకు ఉచిత బస్సు, సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం తోడ్పడుతుందన్నారు.మహిళలు ఎవరూ ఖాళీగా ఉండవద్దు అనీ, ఏదో ఒకటి నేర్చుకోవాలని, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.గ్రామీణ మహిళలు, కళాశాలలకు వెళ్లే బాలికలు, వయసులో ఉన్న మహిళలకు ఈ పథకం ప్రయోజనంగా ఉంటుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 3 వేళ పెన్షన్ నాలుగు వేలకు, దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు , రైతు భరోసా కింద రూ.7 వేలు, తల్లికి వందనం పేరిట రూ.13 వేలు అందజేయడంతో పాటు, నేడు మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.ఎన్డీఏ కూటమిలో అభివృద్ధి, సంక్షేమం రెండు ముందడుగు వేశాయన్నారు. సూపర్ సిక్స్ హామీలను అన్నింటిని సంవత్సరంలోపే అమలు చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు.మహిళల ఆత్మగౌరవం పెంపొందేలా మహిళా సాధికారతను ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ ఆలోచనే స్త్రీ శక్తి పథకం అన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర కోట్ల మందికి ఉచిత బస్సు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కుటుంబ బంధాలు బలపడతాయన్నారు.కూటమి ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ఆలోచన చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చీదరాల మధుబాబు, రాఘవాపురం పిఎసిఎస్ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు మలాథిన్ పిచికారీ



**రంపచోడవరం, ఆగస్టు 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలం పోక్స్ పేట పంచాయతీ కె.ఎర్రం పాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డి.ఎల్.పి.ఓ కోటేశ్వరరావు పర్యవేక్షణలో వర్షాలు ఎక్కువగా ఉన్నందున దోమల నివారణకు నీటిలో ఉండే లార్వా నిర్మూలనకు మలాథిన్ స్ప్రేయింగ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండా లక్ష్మి నాగు,ఉప సర్పంచ్ కారం సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, కారం అబ్బాయిదొర, కారం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా కప్‌లో 17 మందికి బదులు 15 మందే ఎందుకు?

## టీమిండియా సెలక్షన్ పై తీవ్ర విమర్శలు

**ఆసియా కప్ కోసం భారత జట్టు ఎంపికపై వివాదం రాజుకుంది. శ్రేయాస్ అయ్యర్‌ను తొలగించడం, 17 మందికి బదులు 15 మందిని మాత్రమే ఎంపిక చేయడంపై సెలెక్టర్ల నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయ్యర్‌ను ప్రధాన జట్టులోనే కాకుండా రిజర్వ్ ప్లేయర్స్‌లో కూడా చేర్చలేదు. ఈ నిర్ణయంతో అభిమానులు, మాజీ క్రికెటర్లు కూడా షాక్ అయ్యారు.**





ఆసియా కప్ 2025 కోసం భారత జట్టును ప్రకటించినప్పటి నుంచి క్రికెట్ నిపుణులు, అభిమానుల మధ్య సెలక్షన్ పై చర్చ మొదలైంది. ముఖ్యంగా బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌ను జట్టు నుంచి తొలగించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. అయ్యర్‌ను ప్రధాన జట్టులోనే కాకుండా రిజర్వ్ ప్లేయర్స్‌లో కూడా చేర్చలేదు. ఈ నిర్ణయంతో అభిమానులు, మాజీ క్రికెటర్లు కూడా షాక్ అయ్యారు.

ఈ వివాదం ఇక్కడితో ఆగలేదు. ఆసియా కప్ కోసం 17 మంది సభ్యుల స్క్వాడ్‌ను ఎంపిక చేయడానికి అనుమతి ఉన్నప్పటికీ, భారత్ కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేసిందని ఇప్పుడు వెల్లడైంది. ఇది విమర్శలకు ప్రధాన కారణమైంది. క్రికెట్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం.. ఆసియా కప్‌లో పాల్గొనే ప్రతి జట్టు 17 మంది ఆటగాళ్లను ఎంపిక చేయవచ్చు. పాకిస్తాన్, హాంగ్ కాంగ్ ఇప్పటికే తమ 17 మంది సభ్యుల జట్లను ప్రకటించాయి. కానీ భారత్ 15 మందితోనే సరిపెట్టుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నిర్ణయం సెలెక్టర్లదా లేక బీసీసీఐ ఆదేశాలా అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది.

### ఎందుకు ఈ నిర్ణయం?

భారత్ కూడా 17 మంది ఆటగాళ్లను ఎంపిక చేసి ఉంటే, జట్టుకు మరింత బలమైన ప్రత్యామ్నాయాలు దొరికేవి. అంతేకాకుండా, శ్రేయాస్ అయ్యర్ వంటి ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లకు కూడా అవకాశం లభించేది. ఈ నిర్ణయం జట్టు సమతూకంపై ప్రభావం చూపుతుందని క్రికెట్ నిపుణులు భావిస్తున్నారు.

### ఇతర జట్ల పరిస్థితి ఏంటి?

శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్, యూఏఈ ఇంకా తమ జట్లను ప్రకటించలేదు. అయితే, ఈ దేశాలు త్వరలోనే తమ 17 మంది సభ్యుల స్క్వాడ్‌ను ప్రకటిస్తాయని వర్గాలు చెబుతున్నాయి. అలాంటప్పుడు భారత్ కేవలం 15 మందితో వెళ్లాలనే నిర్ణయం మరింత విచిత్రంగా కనిపిస్తుంది.

### సెలెక్టర్లపై ప్రశ్నలు

భారత సెలక్షన్ కమిటీ సొంతంగా ఈ నిర్ణయం తీసుకుందా లేదా బీసీసీఐ స్థాయిలో ఈ ఆదేశాలు వచ్చాయా అనేది ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీసింది. కారణం ఏదైనా, ఈ నిర్ణయం అభిమానులను నిరాశపరిచింది. సోషల్ మీడియాలో సెలెక్టర్లపై ప్రశ్నల వర్షం కురుస్తోంది.

# శుబ్మన్ గిల్ లేదా శ్రేయాస్ అయ్యర్..

## వన్డేల్లో ప్లేయర్ అద్భుత ఎవరో మీరే డిసైడ్ చేయండి ఇలా..

**ప్రస్తుతం భారత క్రికెట్‌లో చాలా మంది యువ బ్యాటర్లు జట్టును కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నారు. అలాగే, స్టార్ ప్లేయర్లు కూడా తమవంతు కృషి చేస్తున్నారు. ఈ లిస్ట్‌లో ఇద్దరు ఉన్నారు. వారి పేర్లు శ్రేయాస్ అయ్యర్, శుభ్మాన్ గిల్. ఇద్దరూ తమదైన శైలిలో భారత జట్టు తరపున అద్భుతంగా రాణించారు. కానీ, వారి వన్డే కెరీర్ గణాంకాలను ఒకరితో ఒకరు పోల్చినప్పుడు, ఎవరు ఎలాంటి స్థితిలో ఉన్నారో ఇప్పుడు తెలుసుకుందాం..**



### బ్యాటింగ్ గణాంకాలు..

శ్రేయాస్ అయ్యర్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 70 వన్డే మ్యాచ్‌లు ఆడి 65 ఇన్నింగ్స్‌లలో 2845 పరుగులు చేశాడు. అతని అత్యధిక స్కోరు 128 నాటౌట్, అతని బ్యాటింగ్ సగటు 48.22గా ఉంది. ఈ కాలంలో, అయ్యర్ 5 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు సాధించాడు.

మరోవైపు, శుభ్‌మాన్ గిల్ కేవలం 55 వన్డేల్లో 2775 పరుగులు చేశాడు. గిల్ అత్యధిక స్కోరు 208 పరుగులు. అతని సగటు 59.04, అతను ఇప్పటివరకు 8 సెంచరీలు, 15 హాఫ్ సెంచరీలు చేశాడు.

### ఫోర్లు, సిక్సర్ల పోలిక..

ఫోర్లు, సిక్సర్ల పరంగా గిల్ శ్రేయాస్ కంటే ముందున్నాడు. శుభ్‌మాన్ ఇప్పటివరకు 313 ఫోర్లు, 59 సిక్సర్లు కొట్టాడు. అయ్యర్ 262 ఫోర్లు, 72 సిక్సర్లు కొట్టాడు. అంటే, గిల్ ఎక్కువ క్లాసిక్ షాట్లు ఆడగా, అయ్యర్ పవర్-హిట్టింగ్‌లో కొంచెం ముందున్నట్లు అనిపిస్తుంది.

### బౌలింగ్, ఫీల్డింగ్..

బౌలింగ్‌లో వారిద్దరి సహకారం దాదాపుగా చాలా తక్కువ. అయ్యర్ 5 ఇన్నింగ్స్‌లలో బౌలింగ్ చేసి 39 పరుగులు ఇచ్చాడు. కానీ, ఒక్క వికెట్ కూడా తీయలేదు. గిల్ 2 ఇన్నింగ్స్‌లలో బౌలింగ్ చేసి 25 పరుగులు ఇచ్చాడు. ఈ కాలంలో అతను కూడా ఒక్క వికెట్ కూడా తీయలేదు.

ఫీల్డింగ్ గురించి మాట్లాడుకుంటే, శుభ్‌మాన్ గిల్ ఇక్కడ కూడా శ్రేయాస్ అయ్యర్‌ను అధిగమించాడు. అతను ఇప్పటివరకు 37 క్యాచ్‌లు పట్టగా, అయ్యర్ 27 క్యాచ్‌లు పట్టాడు.

### ఎవరిది పైచేయి?

గణాంకాలు స్పష్టంగా శ్రేయాస్ అయ్యర్ స్థిరమైన, నమ్మకమైన బ్యాట్స్‌మన్‌గా నిరూపించుకున్నాడని చూపిస్తున్నాయి. కానీ, శుభ్‌మాన్ గిల్ తన స్వల్ప కెరీర్‌లో టీమ్ ఇండియా బ్యాటింగ్ వెన్నెముకగా నిలిచాడు. అతని గణాంకాలు, స్థిరత్వం గిల్ రాబోయే కాలంలో భారత క్రికెట్‌లో అతిపెద్ద వ్యక్తిగా మారగలడని చూపిస్తున్నాయి.

# టీమిండియాకు బిగ్ షాక్..

## గాయంతో ఆసియాకప్ నుంచి స్టార్ ప్లేయర్ ఔట్?



**టీమిండియా టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ గురించి ఓ కీలక వార్త బయటకు వస్తోంది. గిల్‌ను 2025 ఆసియా కప్ కోసం భారత జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే. కానీ అంతకు ముందు అతనికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ టోర్నమెంట్‌లో ఒక జట్టుకు కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఆగస్టు 28 నుంచి ప్రారంభమయ్యే భారీ టోర్నమెంట్‌లో ఆడటం అతనికి కష్టంగా అనిపిస్తుంది. నివేదికల ప్రకారం, గిల్ ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నాడు. చండీగఢ్‌లోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతను ఆడకపోతే, దులీప్ ట్రోఫీలో పాల్గొంటున్న నార్త్ జోన్ చాలా నష్టపోవచ్చు.**

### శుభ్‌మన్ గిల్ దులీప్ ట్రోఫీలో ఆడటం కష్టం..

క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, టీం ఇండియా టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నాడు. ఈ కారణంగా, ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 15 వరకు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగే దులీప్ ట్రోఫీలో అతను పాల్గొనలేడు. ఈ టోర్నమెంట్‌లో శుభ్‌మాన్ గిల్ నార్త్ జోన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. అయితే, గిల్ ఆసియా కప్ కోసం టీం ఇండియాతో కలిసి యూఏఈకి వెళ్లాల్సి ఉన్నందున అతను ప్రారంభ మ్యాచ్ మాత్రమే ఆడగలిగేవాడు. ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. నివేదికల ప్రకారం, బీసీసీఐ ఫిజియో కూడా దులీప్ ట్రోఫీలో ఆడవద్దని శుభ్‌మాన్ గిల్‌కు సూచించాడు. అయితే, ఈ విషయంలో ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

### నార్త్ జోన్ కెప్టెన్ ఎవరు?

దులీప్ ట్రోఫీలో, నార్త్ జోన్ ఆగస్టు 28న ఈస్ట్ జోన్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్‌లో శుభ్‌మాన్ గిల్ ఆడకపోతే, నార్త్ జోన్‌కు ఎవరు కెప్టెన్ అవుతారనే ప్రశ్న తలెత్తుతుంది? నార్త్ జోన్ బ్యాట్స్‌మన్ అంకిత్ కుమార్‌ను జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. గిల్ ఆడకపోతే, అతను జట్టు కమాండ్‌ను పొందే అవకాశం ఉంది. అయితే, దీని గురించి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం అందలేదు.

### గిల్ ఆసియా కప్‌లో ఆడేనా?

సెప్టెంబర్ 9న ప్రారంభమయ్యే ఆసియా కప్‌లో శుభ్‌మాన్ గిల్ టీమిండియా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చాలా కాలం తర్వాత అతను టీ20 జట్టులోకి తిరిగి వస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన గిల్, ఆసియా కప్‌లో కూడా అదేవిధంగా ప్రదర్శన ఇస్తాడని భావిస్తున్నారు.

# విరాట్ కోహ్లీ, ధోనీలు కాదు... ప్రపంచంలో అత్యంత ధనిక క్రికెటర్ ఎవరో తెలుసా ?

**ప్రపంచంలో క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదు, ఒక భారీ వ్యాపార సామ్రాజ్యంగా మారిపోయింది. చాలా మంది క్రికెటర్లు ఆటతో పాటు బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాల ద్వారా కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఈ జాబితాలో భారతదేశానికి చెందిన ముగ్గురు దిగ్గజ క్రికెటర్లు కూడా ఉన్నారు. వీరి నికర ఆస్తి 100 మిలియన్ డాలర్లకు పైగా ఉంది. ప్రపంచంలోని టాప్ 5 అత్యంత ధనవంతులైన క్రికెటర్ల గురించి ఇక్కడ తెలుసుకుందాం.**



### 1. సచిన్ టెండూల్కర్

క్రికెట్ దేవుడని పిలువబడే సచిన్ టెండూల్కర్ ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తి సుమారు 170 మిలియన్ డాలర్లు (సుమారు రూ.1400 కోట్లకు పైగా). అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా ఆయన ఆదాయం నిరంతరంగా కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరిస్తూ, అనేక స్పోర్ట్స్ అకాడమీలు, రెస్టారెంట్లు, స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టారు.

### 2. విరాట్ కోహ్లీ

ప్రపంచంలోని అతిపెద్ద క్రికెట్ బ్రాండ్‌లలో ఒకరైన విరాట్ కోహ్లీ రెండో స్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తి సుమారు 127 మిలియన్ డాలర్లు (సుమారు రూ.1050 కోట్లకు పైగా)క్రికెట్ కాంట్రాక్టులతో పాటు, తన ఫిట్‌నెస్, ఫ్యాషన్ బ్రాండ్లైన, ప్రకటనలు, రియల్ ఎస్టేట్ ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నారు. ముంబై, గురుగ్రామ్‌లో అతనికి కోట్లాది రూపాయల ఆస్తులు ఉన్నాయి.

### 3. ఎంఎస్ ధోని

భారతదేశంలో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరైన ఎంఎస్ ధోని ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తి 123 మిలియన్ డాలర్లు (సుమారు రూ.1000 కోట్లకు పైగా)క్రికెట్‌తో పాటు, వ్యవసాయం, జిమ్ చైన్లు, ప్రొడక్షన్ కంపెనీ మరియు టెక్ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టారు. చెన్నై సూపర్ కింగ్స్‌లో కూడా ఆయనకు భాగస్వామ్యం ఉంది.

### 4. రికీ పాంటింగ్

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ రిటైర్మెంట్ తర్వాత కోచింగ్, కామెంటరీ ద్వారా తన కెరీర్‌ను కొనసాగించారు. ఆయన గతంలో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుకు కోచ్‌గా పనిచేశారు. టీవీ, డిజిటల్ మీడియా ద్వారా మంచి ఆదాయాన్ని పొందుతున్నారు. ఆయన ఆస్తి సుమారు 70 మిలియన్ డాలర్లు (సుమారు రూ.580 కోట్లకు పైగా)

### 5. బ్రయాన్ లారా

వెస్టిండీస్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ బ్రయాన్ లారా ఐదవ స్థానంలో ఉన్నారు. ఆయన మొత్తం ఆస్తులు 60 మిలియన్ డాలర్లు (సుమారు రూ.500 కోట్లుం). ఆయన కామెంటరీ, కోచింగ్, బ్రాండ్ ఎండార్స్‌మెంట్ల ద్వారా నిరంతరం వార్తల్లో ఉంటున్నారు. లారా గతంలో ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కోచ్‌గా కూడా పనిచేశారు.

# ఆసియా కప్‌లో తొలిసారి బరిలోకి ఐదుగురు..

**ఆసియా కప్ కోసం భారత జట్టులో చాలా మంది ప్రసిద్ధ ఆటగాళ్ళు చోటు దక్కించుకున్నారు. అయితే, కొంతమంది ఆటగాళ్లు తొలిసారి ఆసియా కప్ టోర్నమెంట్ ఆడేందుకు సిద్ధమయ్యారు. ఈ లిస్ట్‌లో ఎవరున్నారో ఓసారి చూద్దాం..**

ఆసియా కప్ కోసం 15 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించారు. శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై చర్చ ఆగడం లేదు. అభిషేక్ శర్మ నుంచి హార్దిక్ పాండ్యా వరకు, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా కూడా జట్టులో చోటు సంపాదించారు. అయితే తొలిసారి ఆసియా కప్ ఆడుతున్న టీమిండియా ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..

### మొత్తంగా ఐదుగురు భారత ఆటగాళ్లు

### తొలిసారి ఆసియా కప్ బరిలోకి..

1. అభిషేక్ శర్మ: ఓపెనర్ అభిషేక్ శర్మ 2024లో అంతర్జాతీయ అరంగేట్రం చేయగా, చివరి ఆసియా కప్ 2023లో జరిగింది. అభిషేక్ టీ20 క్రికెట్‌లో 194 స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నాడు. ఇప్పటివరకు తన 17 మ్యాచ్‌ల టీ20 కెరీర్‌లో రెండు సెంచరీలు చేశాడు.

2. వరుణ్ చక్రవర్తి: వరుణ్ చక్రవర్తి 2021 టీ20 ప్రపంచ కప్ ఆడాడు. కానీ, ఆ తర్వాత జట్టు నుంచి తొలగించబడ్డాడు. 2024లో తిరిగి వచ్చిన తర్వాత, అతను 12 మ్యాచ్‌ల్లో 31 వికెట్లు పడగొట్టాడు. అతను ఆసియా కప్‌లో టీమిండియాకు ప్రధాన, అత్యంత ప్రాణాంతకమైన స్పిన్ బౌలర్‌గా నిరూపించుకోగలడు.

### ఆసియాకప్‌నకు ముందే బ్యాడ్‌న్యూస్.. టోర్నమెంట్‌కు దూరమైన ఇషాన్

3. సంజు శాంసన్: సంజు శాంసన్ 2015 లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ, తరచుగా




జట్టులోకి రావడం, జట్టులో చోటు కోల్పోవడం వల్ల, అతనికి ఆసియా కప్‌లో ఆడే అవకాశం రాలేదు. అతను ఇంగ్లాండ్‌పై బాగా రాణించలేకపోయాడు. కానీ, అంతకు ముందు అతను 5 ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు సాధించడం ద్వారా సెలెక్టర్ల నమ్మకాన్ని సంపాదించాడు.

4. రింకు సింగ్: భారత జట్టులో ఫినిషర్ పాత్ర పోషిస్తున్న రింకు సింగ్, ఆసియా కప్ జట్టులో చోటు దక్కించుకుంటారనే ఆశ పెద్దగా లేదు. అయినప్పటికీ, అతను జట్టులోకి ఎంపికయ్యాడు. ఎంపికైన కొద్ది రోజులకే, అతను UP టీ20 లీగ్‌లో 48 బంతుల్లో 108 పరుగులు చేసి, ఆసియా కప్‌నకు ముందు తన సన్నాహాలు సజావుగా ఉన్నాయని పేర్కొన్నాడు.

5. జితేష్ శర్మ: ఈ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ తరపున అనేక తుఫాను ఇన్నింగ్స్‌లు ఆడటం ద్వారా ఆసియా కప్ జట్టులోకి చేరుకున్నాడు. అయితే, అతను వికెట్ కీపర్‌గా ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకుంటాడో లేదో స్పష్టంగా లేదు. ముఖ్యంగా శుభ్‌మాన్ గిల్ జట్టులోకి వచ్చిన తర్వాత, ప్లేయింగ్ ఎలెవెన్ కాంబినేషన్‌లో మార్పు ఖచ్చితంగా ఉంటుందని భావిస్తున్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# బ్యూటీఫుల్ లవ్ సాంగ్



హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలు మంచి అంచనాలు సృష్టించాయి. శుక్రవారం మేకర్స్ ఈ సిని మా నుండి డియర్ ఐరా సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియాన్ జేమ్స్ డియర్ ఐరాని బ్యూటీఫుల్ లవ్ సాంగ్ గా కంపోజ్ చేశారు. శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషన్ని అద్భుతంగా చూపించాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ గాత్రాలు సాంగ్ ని మరింత లవ్లీగా మార్చాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా వుంది. ఈ పాటలో హీరో, హీరోయిన్‌లు నారా రోహిత్, వృతి వాఘాని అలరించారు. ఈ సాంగ్ ఇన్‌స్టంట్‌గా కనెక్ట్ అయి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోం ది. ఆగస్ట్ 27న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

## రొమాంటిక్ కామెడీ చిత్రం

# 'సుందరకాండ'

### మూవీ ప్రమోషన్ లో భాగంగా రాజమండ్రిలో యూనిట్ సందడి




'సుందరకాండ' సినిమా రొమాంటిక్ కామెడీతో కూడిన ఒక మంచి కుటుంబ కథా చిత్రమని హీరో నారా రోహిత్ అన్నారు. వినాయక చవితి రోజున విడుదలయ్యే ఈ సినిమా ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని ఆనందం వ్యక్తంచేశారు. వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించిన సుందరకాండ చిత్రం ఈ నెల 27న వినాయక చవితి పండగ నాడు విడుదలవుతున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్ లో భాగంగా రాజమండ్రి విచ్చేసింది. ఈసందర్భంగా శనివారం స్థానిక హోటల్ షెల్టన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారా రోహిత్ మాట్లాడుతూ, సినిమా విశేషాలను పంచుకున్నారు. 'సుందరకాండ' చిత్రం అందరి హృదయాలను తాకుతుందన్నారు. కుటుంబ సమేతంగా చూసి అందరూ ఆనందించాలని కోరారు. గతంలో వచ్చిన వెంకటేష్ సుందరకాండకు దీనికి సంబంధం లేదని, అలాగే పౌరాణికంగా కూడా ఉండదని, ఇది ఒక అందమైన ప్రేమ కథ అని హీరో నారా రోహిత్ వివరించారు. ఈసినిమాలో 'ప్రదీశ్' డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా కెమెరా పనితనం చూపించాడని , లియోన్ జేమ్స్ సంగీతం ఆకట్టుకుంటుందని నారా రోహిత్ చెప్పారు. తమది రాజకీయ కుటుంబమేనని, రాజకీయాల్లోకి రావాలనుకుంటే ముందుగా చెప్పే వస్తానని, సినిమాల్లోకి, రాజకీయాల్లోకి ఎవరినీ రాకుండా ఎవరూ అడ్డుపెట్టలేరని ఆయన ఓ ప్రశ్నకు నవ్వుతూ సమాధానమిచ్చారు. కొత్తగా మరో సినిమా స్క్రిప్ట్ వర్క్ లో ఉందని, త్వరలోనే ప్రకటిస్తామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కథానాయిక శ్రీదేవి విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇది మంచి కుటుంబ కథా చిత్రమని, అందరినీ అలరిస్తుందని అన్నారు. చాలా రోజుల విరామం తర్వాత నటిస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని సంతోషం వ్యక్తంచేసారు. ఈ సినిమాలో పాటలు చాలా అందంగా వచ్చాయన్నారు కామెడీతో కూడిన ఈ ప్రేమకథా చిత్రం అందరి హృదయాలను టచ్ చేస్తుందన్నారు. ఈ సినిమా తర్వాత హీరో నాగశౌర్య తో చేస్తున్నానని ఆమె తెలిపారు. మరో కథానాయిక 'విర్తి వాఘని' మాట్లాడుతూ, మంచి కథతో రూపొందించిన ఈ చిత్రం తప్పకుండా అం దరినీ ఆకట్టుకుంటుందని, తాను తెలుగులో నటించిన తొలిచిత్రమని తెలిపారు. నిర్మాత సంతోష్ మాట్లాడుతూ సుందరకాండ సినిమాలో రఘుబాబు, అజయ్, నరేష్, సత్య తదితరులు నటించారని తెలిపారు. ఈ సినిమా చూసి ప్రేక్షకులు ఆనందిస్తారని అయన విశ్వాసం వ్యక్తం చేసారు. పాటలకు ఇప్పటికే మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ సినిమాను ఆదరించి, తమను ఆశీర్వదించాలని ఆయన ప్రేక్షకులను కోరారు.




## హద్దులు చెరిపేస్తున్న

# తమన్నా...

### బోల్డ్ మూవీలో నటించేందుకు రెడీ అవుతున్న మిల్కీ బ్యూటీ



మిల్కీ బ్యూటీగా దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నటి తమన్నా భాటియా, ఇప్పుడు తన కెరీర్‌లో అత్యంత సాహసోపేతమైన అడుగు వేయబోతున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌లో హారర్ మరియు బోల్డ్ కంటెంట్‌తో సంచలనం సృష్టించిన 'రాగిణి MMS%' ఫ్రాంచైజీలో ఆమె నటించబోతోందన్న వార్త ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న చిత్రంలో తమన్నానే కథానాయిక అని గట్టిగా ప్రచారం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్ కోసం నిర్మాత ఏక్తా కపూర్ స్వయంగా తమన్నాతో చర్చలు జరిపారు. ఈ ప్రతిపాదనకు తమన్నా కూడా సానుకూలంగా స్పందించినట్లు, ఇరు వర్గాల మధ్య ఒప్పందం దాదాపు ఖరారైనట్లు బాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ఈ పాత్ర కోసం తన కంఫర్ట్ జోన్‌ను దాటి, కొన్ని బోల్డ్ సన్నివేశాల్లో నటించేందుకు కూడా ఆమె సిద్ధపడినట్లు సమాచారం. గత కొంతకాలంగా తమన్నా తన కెరీర్ గ్రాఫ్‌ను పూర్తిగా మార్చే ప్రయత్నంలో ఉన్నారు. 'జైలర్' చిత్రంలో ప్రత్యేక గీతంతో మాస్‌ను ఉర్రూతలూగించిన ఆమె, 'లస్ట్ స్టోరీస్ 2' వెబ్ సిరీస్‌లో బోల్డ్ పాత్రలో నటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. సీనియర్ హీరోయిన్లు క్లాసిక్ పాత్రలకే పరిమితమవుతుంటే, తమన్నా మాత్రం గ్లామర్ మరియు నటనకు ఆస్కారమున్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'రాగిణి %వీమీ% 2' చిత్రంలో సన్నీ లియోన్ నటన, 'బేబీ డాల్' పాట సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఇప్పుడు అదే ఫ్రాంచైజీలో తమన్నా అడుగుపెట్టనుండటంతో అంచనాలు భారీగా పెరిగాయి. సన్నీ లియోన్ నెలకొల్పిన బెంచ్‌మార్క్‌ను తమన్నా అందుకుంటుందా? లేక తనదైన శైలిలో ఆమెను మించిపోతుందా? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ వార్త నిజమైతే, తమన్నా కెరీర్‌లో ఇది ఒక సంచలన చిత్రంగా నిలిచిపోవడం మాత్రం ఖాయం.

# మొదటి పాట వచ్చేస్తోంది



హీరో ప్రదీప్ రంగనాథన్ ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'డ్యూడ్'లో నటిస్తున్నారు. కీర్తిశ్వరన్ దర్శకత్వంలో ఈ చిత్రం యువతకు నచ్చే ఎంటర్‌టైనర్ గా ఉండనుంది. ప్రదీప్‌కు జోడీగా 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజూ కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 'డ్యూడ్' ఫస్ట్ సింగిల్ బూమ్ బూమ్ ఆగస్ట్ 28న రిలీజ్ కానుంది. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో ప్రదీప్ రంగనాథన్, మమిత బైజూ ట్రెండీ, స్టయిలీష్ లుక్‌లో ఆకట్టుకున్నారు. దీపావళికి ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.

# డింపుల్ యాదవ్‌పై క్రష్..

## వివాదంపై స్పందించిన బాలీవుడ్ నటి స్వర భాస్కర్

### డింపుల్ యాదవ్‌పై తనకు క్రష్ ఉందంటూ నటి స్వర భాస్కర్ వ్యాఖ్య



సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్‌పై తాను చేసిన వ్యాఖ్యల విషయమై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోలింగ్‌పై బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఘాటుగా స్పందించారు. తనను విమర్శించడం మాని, దేశంలో ఉన్న తీవ్రమైన సమస్యలపై దృష్టి పెట్టాలని ఆమె హితవు పలికారు. వివరాల్లోకి వెళితే... ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్వర భాస్కర్‌కు ఒక ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. 'అమ్మాయిలలో మీ క్రష్ ఎవరు?' అని అడగ్గా, ఆమె ఏమాత్రం సంకోచించకుండా సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ, అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్ పేరు చెప్పారు. దీంతో ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ వ్యాఖ్యల అనంతరం పలువురు నెటిజన్లు స్వర భాస్కర్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ మొదలుపెట్టారు. దీనిపై స్పందించిన స్వర, తాను డింపుల్ యాదవ్ అందాన్ని, హుందాతనాన్ని మాత్రమే ప్రశంసించానని స్పష్టం చేశారు. ఒక రాజకీయవేత్తగా, రాజకీయ నాయకుడి భార్యగా ఆమె వ్యవహరించే తీరు ఎంతో హుందాగా ఉంటుందని, ఆమె నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని తాను ఇంటర్వ్యూలో పేర్కొన్నట్లు తెలిపారు. అంతటితో ఆగకుండా, తన వ్యాఖ్యల్లో తప్పులు వెతకడానికి సమయం వృథా చేసే బదులు దేశంలో జరుగుతున్న 'ఓట్ల చోరీ' వంటి తీవ్రమైన సమస్యలపై దృష్టి సారించాలని ట్రోలర్లకు ఆమె గట్టిగా సూచించారు. అనవసర విషయాలపై కాకుండా, ప్రజా ప్రాముఖ్యత ఉన్న అంశాలపై చర్చ జరగాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఇదే ఇంటర్వ్యూలో మనుషులంతా సహజంగా బైసెక్సువల్స్ (ద్విలింగ సంపర్కులు) అని, అందుకే వారికి అబ్బాయిలతో పాటు అమ్మాయిలపైనా ఇష్టం ఉంటుందని స్వర వ్యాఖ్యానించడం గమనార్హం.



# మిరాయ్' మేకింగ్ వీడియో

తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మిరాయ్' చిత్రం నుండి తాజాగా మేకింగ్ వీడియో విడుదలైంది. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జీ. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్నారు. మంచు మనోజ్, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం తేజ సజ్జా బర్త్‌డే కానుకగా ఈ మేకింగ్ వీడియోను విడుదల చేశారు.

# జయకృష్ణ హీరోయిన్‌గా రాషా!



బాలీవుడ్ నటి రవీనా టాండన్ కూతురు రాషా, ఘట్టమనేని జయకృష్ణ పక్కన హీరోయిన్‌గా నటిస్తోందని తెలుస్తోంది. అజయ్ భూపతి రూపొందిస్తున్న ఈ సినిమాలో ఆమెనే హీరోయిన్‌గా తీసుకోవాలని చర్చలు జరిగాయని సమాచారం. ఈ సినిమా రెగ్యులర్ షుటింగ్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభంకానుందని వార్తలు వస్తున్నాయి.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339